## గ్రామస్తుల సహకారంతో అమానిచిరువెళ్ళలో రామాలయం



**అనంతసాగరం, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త :** అనంతసాగరం మండలంలోని అమానిచి రు వెళ్ళలో గ్రామస్తుల సహకారంతో శ్రీరామ మంది రాన్ని నిర్మించుకుంటున్నామని స్థానికులు ఇరగ నబోయిన సుబ్బారావు గురువారం తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామస్తులు చాలా కాలం నుంచి మందిరాన్ని నిర్మించుకోవాలని అనుకున్నారని కానీ అది చాలా కాలం తర్వాత కార్యరూపం దాల్చింది. ఇదంతా గ్రామస్తుల సహకారంతో సాధ్యమైందన్నారు. సుమారు కోటి యాభైలక్షల రూపాయలతో శ్రీరామమందిరం నిర్మితమవుతుందని ఆయన నిర్మాణం త్వరితగతిన పూర్తిచేస్తున్నామని ఆయన తెలిపారు. గ్రామస్తులు పాల్గొన్నారు.

## మాజీ మంత్రి పరామర్శలు



**కోవూరు, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త :** కోవూరు మండలం గమళ్లపాలెంలో ఉన్న వైసీపీ సీనియర్ నాయకుడు ఉయ్యూరు వేణు మాతృమూర్తి రమణమ్మ ఇటీవల మృతిచెందడంతో వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అదేవి ధంగా లేగుంటపాడు మిర్చర్ కాలనీలో షేక్. రఫీ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందడంతో వారి కుటుంబ సభ్యులను కూడా పరామర్శి ంచారు. అదేవిధంగా పాటూరు గ్రామానికి చెందిన వైసీపీ సీనియర్ నాయకుడు సుధాకర్‌రెడ్డి కుమార్తె సింధు ప్రియ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందడంతో వారి కుటుంబ సభ్యులను కూడా పరామర్శించి తన సానుభూతిని తెలిపారు. లేగుంటపాడు గ్రామానికి చెందిన వైసీపీ సీనియర్ నాయకులు నందకుమార్ మాతృమూర్తి కె. లక్ష్మమ్మ ఇటీవల మృతిచెందడంతో వారి కుటుంబ సభ్యులను కూడా పరామర్శించి తన సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసీపీ సీనియర్ నాయకులు పచ్చిపాల రాధాకృష్ణారెడ్డి, శివుని నరసింహులురెడ్డి, రామిరెడ్డి మల్లికార్జున్‌రెడ్డి, మీరారెడ్డి, వసంతకుమార్‌రెడ్డి, అనూప్‌రెడ్డి, సుధీర్‌రెడ్డి, జెడ్పీటీసీ సభ్యురాలు శ్రీలత, తదితరులు ఉన్నారు.

## శివరాత్రికి పటిష్టమైన ఏర్పాట్లు : ఆర్‌డిఒ పావనీ



**సీతారామపురం ఫిబ్రవరి 12 ప్రభాతవార్త :** మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని సీతారామపురం మండలంలోని ప్రముఖ శైవక్షేత్ర మైన ఘటిక సిద్దేశ్వరంలో మహాశివరాత్రి ఉత్స వాల ఏర్పాట్లుపై గురువారం ఆత్మకూరు ఆర్‌డిఒ పావనీ, అన్ని శాఖల అధికారులతో సమీక్ష నిర్వ హించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతు మహాశివరాత్రి రోజున భక్తులు వేలసంఖ్యలో పాల్గోనే అవకాశం ఉన్నందున అధికారులు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేసి తొక్కిసలాట లేకుండా దర్శన ఏర్పాట్లు జరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు .త్రాగునీరు, భోజన సదుపాయాలను భక్తులకు సులభకరంగా అందేలా చర్యలు చేపట్టాలని అన్నారు. వైద్య సధుపాయం నిరంతరం అందుబాటులో ఉండాలని అన్నారు. ఎటువంటి అవాంచనీయ ఘటనలు జరగకుండా పటిష్టమైన బందోబస్తు నిర్వహించాలని సూచించారు. మహాశివరాత్రికి ఉత్సవాలకు హాజరు అయ్యే భక్తులు అధికారులకు సహకరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కావాలి డిఎస్‌పి శ్రీదర్, తహసి ల్దారు షేక్, ఫజిహా, డిప్యూటి ఎంపిడిఎ శివప్రసాద్‌రావు మెడికల్ అఫీసర్ నికిల్, సొసైటీ అధ్యక్షులు సోమ నబోయిన రాజశేఖర్, ఉత్సవాల నిర్వాహకుడు యడమ తిరుపతయ్య పలువురు ప్రజా ప్రతినిధులు, రాజకీయ నాయకులు, అన్ని శాఖల అధికారులు పాల్గోన్నారు.

## ప్రభుత్వ వ్యతిరేకతను కప్పిపుచ్చేందుకే లడ్డు రాజకీయం



**వింజమూరు, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త :** ప్రభుత్వ వ్యతిరేకతను కప్పిపుచ్చుకునేందుకే తిరుమల లడ్డు కల్తీ జరిగిందంటూ కూటమి ప్రభుత్వం డైవర్షన్ రాజకీయాలకు తెర లేపిం దని జడ్పీటీసీ సభ్యులు గణపం బాలకృ ష్ణారెడ్డి జిల్లా వైసీపీ ఉపాధ్యక్షులు పల్లాల కొండారెడ్డిలు తెలిపారు. గురువారం స్థానిక ఫంక్షన్ హాల్‌లో వైసీపీ మండల కన్వీనర్ రేవనూరు శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎన్నికలకు ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చకపోవడంతో ప్రజల్లో నెలకొన్న వ్యతిరేకతను ప్రశ్నిస్తున్న వైఎస్సార్‌సీపీని ఇబ్బందులకు గురి చేయాలన్న ఉద్దేశంతో తిరుమల లడ్డు కల్తీ జరిగిందంటూ గ్లోబల్ ప్రచారంకు శ్రీకారం చుట్టారన్నారు. లడ్డు తయారీలో జంతువుల కొవ్వు కలిపారని కూటమి ప్రభుత్వం ఆరోపించడం ఆ దేవదేవునికి భక్తులకు మనోవేదన కలిగించడమే అన్నారు. లడ్డులో జంతువుల కొవ్వు లేదని సిట్‌ల్యాబ్ రిపోర్టు నివేదిక తెలియజేసినప్పటికి మిగిలిన పదార్ధాలలో కొవ్వు కలిశాయని చెప్పడం దారుణమని అన్నారు. చంద్రబాబునాయుడులో అధికారంలోకి వచ్చిన తర్వాత నెయ్యి ట్యాంకర్ల నుండి తీసుకున్న శాంపిల్స్ నుండి చేసిన పరీక్షలు ఫలితాలే ఎలాంటి కొవ్వు కలవలేదు అన్న వాస్తవం తెలుసుకోవాలన్నారు. గత ఏడాది జులై నెలలో వచ్చిన నెయ్యి ట్యాంకర్లను టీటీడీ ల్యాబ్‌లో పరీక్షలు నిర్వహించి నాణ్యత లేదని నిర్ధేశించిన ప్రమాణాలు లేవని వాటిని టీటీడీ గోడౌన్ నుండి తిప్పి పంపిన ట్యాంకర్లు తిరిగి టీటీడీకి దొడ్డి దారిన పంపిన విషయం ఈ కూటమి నేతలకు తెలియదా అని ప్రశ్నించారు. దేవదేవునికి దేశం మొత్తం భక్తులు ఉన్నారని ఆ విషయాన్ని మరిచి శ్రీవారి ప్రసాదంలో జంతు కొవ్వు గొడ్డు మాంసం, ఫిష్ ఆయిల్ కలిసిందని దిగజారిన మాటలు మాట్లాడటం శ్రీవారి భక్తులను అవమానించడమేనని అన్నారు. ఒక వైపు దేశంలోనే ప్రతిష్ఠాత్మకమైన ఎన్‌డీబీఎన్‌డీబీఎన్‌డీఆర్ ఐ ల్యాబ్ రిపోర్టులో ఎలాంటి కొవ్వు కలవలేదని చెప్పున్నప్పటికి ఒక పథకం ప్రకారం ఈ కూటమి ప్రభుత్వం అసత్య ప్రచారం చేస్తుందన్నారు. కూటమి ప్రభుత్వం చేసిన ఆరోపణల్లోనిజా నిజాలు తేల్చాలంటూ ఆనాటి మాజీ టీటీడీ చైర్మన్ వైవీ సుబ్బారెడ్డి సుప్రీం కోర్టుకు వెళ్లి విచారణ జరపాలని కోరగా అప్పట్లో సుప్రీం కోర్టు ఇదే అంశంపై చంద్రబాబు తీరును తీవ్రంగా తప్పు పట్టిందన్నారు. నిర్ధారణ లేని రిపోర్టు ఆధారంగా ఎలా మాట్లాడుతారని కోట్లాది మంది భక్తుల విశ్వాసాలతో ముడిపడి ఉన్న అంశంపై మాట్లాడేటప్పుడు ఒకటి రెండు సార్లు నిర్ధారించుకోవాలని సుప్రీం కోర్టు తెలిపిందన్నారు. ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం గ్లోబల్ ప్రచారాన్ని మాని ప్రభుత్వ పాలనపై దృష్టి సారించాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో మద్దూరు లక్ష్మీ ప్రసాద్ రెడ్డి, గణపం రమేష్‌రెడ్డి, మలిరెడ్డి విజయ్ కుమార్‌రెడ్డి, దేగవంశీ మద్దిరెడ్డి వీరారెడ్డి, కర్నాటి రామిరెడ్డి, బండి కృష్ణారెడ్డి, ఎం.కొండారెడ్డి, అంకినపల్లె నరసింహారెడ్డి, ఎల్లాల రమేష్ రెడ్డి, సాంబ, మస్తాన్, గురు ప్రసాద్, డబ్బు కొట్టు వెంకటేశ్వర్లు, రత్నం రాజు, భోజనపు గోపి తదితరులు ఉన్నారు.

## దళితుల భూముల్లో భూస్వాముల పాగాపై కొమ్ముకాస్తున్న అధికారులతీరు గర్హనీయం



**జలదంకి, ఫిబ్రవరి12, ప్రభాతవార్త :** దళితుల భూము ల్లో భూస్వాములు పాగా వేస్తుంటే న్యాయం చేయా ల్సిన అధికారులు వారికి కొమ్ముకాయడం దారుణమని దీనిని ఎట్టి పరిస్థితుల్లో సహించేది లేదని, పోరుబా టపట్టి న్యాయం ఎలా జరుగదో చూస్తామని దళిత రైట్స్, రాష్ట్ర మాల ఉద్యోగుల సంఘ అధ్యక్షుడు, తులిబిల్లి అశోక్‌బాబు అన్నారు. జలదంకి మండలం గట్టుపల్లి గ్రామ దళితుల భూములను ఆయన గురువారం పరిశీలించాడు. ఈసందర్భంగ మాట్లాడు తు 2009లో పేదలకు మంజూరు చేసిన భూములకు హద్దులు చూపి ఆభూములను వారికి అప్పగించాలని డిమాండ్ చేశారు. లబ్దిదారులతో కలసి ఆభూముల్లో నిరసన చేపట్టారు. జైభీమ్ అంటు నినాదాలు చేశారు. భూములను అక్రమించిన అగ్రవర్ణాల వారికి ప్రభుత్వం అండగ వుండడం సిగ్గుచేటని ద్వజమెత్తారు. అభూము లు పేదలవని అన్ని హక్కులు వారికే వున్నాయని అటు అధికారులు, ఇటు నాయకులకు స్పష్టంగ తెలుసని అయిన రాజకీయ లబ్దికోసం అగ్రవార్ణాలకు అండగ వుండడం దారుణమని మండిపడ్డారు. గ్రామంలో 145మంది లబ్దిదారులకు ఒక్కొక్కరికి 1.50సెంట్లు మంజూరు చేశారని అందుకు సంబందించి పట్టాలుకూడ ఇవ్వడం జరిగిందన్నారు. అయితే భూములలో అటు పెత్తందార్లు, ఇటు అధికారులు అడ్డుకుంటున్నారని ఆరోపించారు. మొన్న ఆర్‌డిఒ సమ క్షంలో సమా వేశం జరిగితే ఆసందర్భంగ దళితుల నోళ్ళునొక్కే ప్రయత్నం జిరగిందని ఇది ఎంతమాత్ర ఆ మోదయోగ్యం కాదని అగ్రహించాడు. ఈపక్షపాత దోరణి సహించరా నిదని తప్పుబట్టాడు. ఇప్పటికైన దళితుల భూములను వారికి అప్పగించకపోతే రాష్ట్ర వ్యాప్త ఉద్యమం చేపడతామని అశోక్‌బాబు హెచ్చరించా దు దళిత నాయకులు దాసరి రవికుమార్, గ్రామ నాయకులు ముసలి వెంకటరమణయ్య, కాకాని జనార్ద న్, వట్టికాల మాల్యాద్రి, మొద్దు మల్లికార్జున, దానంభద్రయ్య, దాసరిఅభిషేక్, దళిత మహిళలు పాల్గొన్నారు.

## ఘనంగా అన్నదానం



**కోవూరు, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త :** కోవూరులోని జాతీయ రహ దారిలో వెలసి ఉన్న షిరిడీ సాయి మందిరంలో గురువారం స్వా మివారికి ఆలయ ప్రధాన అర్చకులు జగదీష్ స్వామి ఆధ్వర్యంలో అభిషేక పూజలను సాంప్రదాయ బద్దంగా భక్తిశ్రద్ధలతో నిర్వహిం చారు. ఆలయ ప్రాంగణంలో వైభవంగా అన్నదాన కార్యక్రమం నిర్వ హించారు. ఈ కార్యక్రమానికి ఉభయ కర్తలుగాదాసరరాజు హిమవతి, కుటుంబసభ్యులు వ్యవహరించారు.

## విద్యార్థులకు శక్తి యాప్ పై అవగాహన కల్పించిన ఎస్ఐ రాజేష్



**సంగం ఫిబ్రవరి 12 ప్రభాతవార్త** మండలకేంద్రమైన సంగంలోని జెడ్పి హైస్కూల్‌లో విద్యార్థులకు శక్తియాప్‌పై ఎస్ఐ రాజేష్ అవగాహన కల్పించారు. విద్యార్థులు తప్ప నిసరిగా శక్తి యాప్‌పై అవగాహన కలిగి ఉండాలని సూ చించారు. మహిళలు ,భాలిక భద్రతకు శక్తి యాప్ ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని అన్నారు. విద్యార్థులు సోష ల్ మీడియాకు దూరంగా ఉండాలని సూచించారు. చదు వుపై దృష్టిపెట్టి మంచి పేరు తేవాలని అన్నారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గోన్నారు.

## రెవెన్యూ గ్రామ సభకు అర్జీలు వెల్లువ : తహశీల్దార్



**విడవలూరు, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త :** మండలంలోని దంపూరు గ్రామ సచివాలయంలో వన్ మంత్ వన్ విలేజ్ ఫోర్ విజిట్ గ్రామసభ కార్యక్రమం స్థానిక తహశీల్దార్ కె. చంద్రశేఖర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. గ్రామ ప్రజలు, రైతులు జరిగిన గ్రామసభలో పాల్గొని పలు సమస్యలపై తహశీల్దార్ కు అర్జీలు అందజేశారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వన్ మంత్ వన్ విలేజ్ ఫోర్ విజిట్ గ్రామ సభలో భాగంగా రెండవ పరిశీలన కార్యక్రమం జరిగిందన్నారు. ఈ సభలో రైతుల వద్ద నుండి13అర్జీలు స్వీకరించడం జరిగింది. వచ్చిన అర్జీలు సాదా బైనామా 2, భూ విస్తరణం సర్వే చేయుటకు 6, డాటర్ ల్యాండ్ 1, మోటేషన్2, జాయింట్ ఖాతా2 అర్జీలు వచ్చినవి వాటిని త్వరలోనే పరిష్కారం కొరకు మండల, గ్రామస్థాయి సర్వేయర్లకు తెలియపరచి పరిష్కరిస్తామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు కొమ్ము శ్రీధర్ నాయుడు గ్రామ వీఆర్‌ఓ సులోచనమ్మ, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## హక్కుల కోసం గళమెత్తిన కార్మికులు



**విడవలూరు, ఫిబ్రవరి 12 ప్రభాత వార్త :** హక్కుల కోసం ఎంతోమంది పోరాడి సాధించుకున్న హక్కును కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అధికారంలో ఉండి హక్కులను రద్దు చేయడం నిరసిస్తూ తమ హక్కులు తమకే కల్పించాలని సిఐటియు ఆధ్వర్యంలో కార్మికులు రైతులు ప్రజాసంఘాలు గళమెత్తాయి. మండల కేంద్రమైన విడవలూరు సిపిఎం పార్టీ కార్యాలయం అంకమ్మ గుడి వద్ద మానవహారం చేసి అక్కడనుండి మెయిన్ సెంటర్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లా డుతూ స్కీం వర్కర్ల అందరిని ప్రభుత్వ ఉద్యోగుల గుర్తించి కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్మికులపాలిటీ శాపం గా ఉన్న నాలుగు లేబర్ కోడ్స్ అమల్లోకి వస్తే బానిసలుగా బతకాల్సి వస్తుందని తెలిపారు. నాలుగు కోడ్స్ రద్దు చేసేంతవరకు తమ ఆందోళనలు చేస్తూనే ఉంటామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తుళ్లూరు గోపాల్, కుదుముల మోహన్, అంగన్వాడి కార్యకర్తలు, ప్రజాసంఘాల కార్యకర్తలు పాల్గొన్నారు.

## వైయస్ షర్మిలను కలిసిన దళిత నాయకురాలు శేషమ్మ



**విడవలూరు, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఏపిసిసి అధ్యక్షురాలు వైయస్ షర్మిల మనుబోలు మండలం వీరంపల్లి గ్రామ పరిధిలో ఏర్పాటు చేసిన ఉపాధి హామీ పరిరక్షణ యాత్ర కార్యక్రమంలో పాల్గొన్న ఆమెను విడవలూరు మండల కేంద్రానికి చెందిన దళిత మహిళ నాయకురాలు పల్లం శేషమ్మ మర్యా దపూర్వకంగా కలిసి ధన్యవాదాలు తెలియజేశారు. పలు అంశాలను తెలియ పరిచి తెలుసుకున్నారు. ఆమెతోపాటు దళిత నాయకులు పాల్గొన్నారు.

## బార్‌ను తొలగించాలని మహిళలు నిరసన



**కావలి, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త :** కావలి మానవహాల్ సెంటర్ వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన క్వాలిటీ బార్ అండ్ రెస్టారెంట్‌ను తీసివేయాలంటూ స్థానిక మహిళలు గురువారం బార్‌ముందు నిరసన తెలిపారు. ఈసందర్భంగా మహిళలు మాట్లాడుతూ నివాసాల మధ్య మద్యం దుకాణం పెట్టడం ఏంటని ప్రశ్నించారు. అమ్మవారి గుడికి పూజల నిమిత్తం మహిళలు వస్తుంటారని ఈ మార్గంలో మద్యం ఏర్పాటు చేయడం ఏంటని ఆవేదన చెందారు. దీనిపై ఎమ్మెల్యే చొరవ తీసుకొని సంబంధిత అధికారులు స్పందించి బారును అక్కడ నుంచి తొలగించాలని డిమాండ్‌చేశారు. ఈనిరసనలో మహిళలు అధికంగా పాల్గొన్నారు.

## ముత్తుకూరులో న్యాయ విజ్ఞాన సదస్సు



**ముత్తుకూరు, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త :** హైకోర్టు ఉత్తర్వుల మేరకు నెల్లూరు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్, జిల్లా ప్రధాన న్యాయ మూర్తి జి శ్రీనివాస్ ఆధ్వర్యంలో జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జ్ కే వాణి ఆధ్వర్యంలో ముత్తుకూరు మండలం ఎమ్మార్వో ఆఫీస్ నందు న్యాయ విజ్ఞాన సదస్సు గురువారం నిర్వహించారు. ఈ సదస్సులో జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ గెట్స్ కే వాణి మాట్లాడుతూ బాల్య వివాహాల నిషేధం బాల్య వివాహాల నిషేధం మన దేశంలో ఇప్పటికీ కొన్నిచోట్ల బాల్య వివాహాలు జరుగుతున్నాయన్నారు. ముక్కు పచ్చలారని బాలికలకు బలవంతంగా మరొక బాలుడుతోనో లేదా వయసు మళ్లిన వృద్ధునితో వివాహం జరుగుతూనే ఉన్నాయని, బాల్య వివాహాలు బాలల హక్కులను కాలరాయిడమేనని అత్యంత హేయమైన ఆచారమని తెలుసుకోవాలన్నారు. ఇటువంటి బాల్య వివాహాలను బాల్య వివాహాల నిషేధ చట్టం 2006 సంవత్సరంలో నిషేధించి నేరముగా ప్రకటించిందన్నారు. సమాజంలో నిమ్మన జాతులు యానాదులు స్వాతంత్రం వచ్చి ఇన్ని సంవత్సరాలైనా వెనుకబడి ఉన్నారని అదేవిధంగా రాజ్యాంగం ప్రసాదించిన హక్కులను వారికి వివరించి ఎక్కడైనా పరిష్కారం గాని సమస్యలను లోకదాలతో ద్వారా ఒక్క రూపాయి ఖర్చు లేకుండా పరిష్కరిస్తామని తెలిపారు. అదే విధంగా మహిళల అక్రమ రవాణా జరుగుతుందని ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల నుండి వారి తరలించి వ్యభిచార గృహాలకు తరలిస్తున్నారని, అదేవిధంగా మాల బాలికలను తరలించిన వారిని భిక్షాటనకు డ్రగ్స్‌కు తరలించడానికి వాడుకుంటున్నారు. అందువల్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అనంతరం కొంతమంది యానాదులు మాకు చాలా మందికి ఆధార్ కార్డ్స్ లేవు అని జడ్జికి తెలుపగా జడ్జి అక్కడే ఐటీడీఏ అసిస్టెంట్ ప్రాజెక్ట్ ఆఫీసర్‌తో మాట్లాడి విలేజ్‌కి వచ్చి అక్కడే ఇస్తామని చెపారు. జడ్జి మీకు ఏం అవసరమైనా పిఎల్‌వి వేణుగోపాల్ ఇక్కడే ఉంటారని మీరు అర్జీ రూపంలో మాకు తెలియపరిస్తే మేము పై అధికారులతో మాట్లాడి మీ సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. పిల్లలందరినీ చదివించాలని జడ్జి తెలిపారు. అలాగే బాండెడ్ లేబర్ గురించి వివరించారు. పిల్లలను పనిలో పెట్టరాదని అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎమ్మార్వో టి రాజేష్, ఎంపీడీవో సూపరెన్నెంట్ హేమంత్, ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ చైతన్య జ్యోతి వెల్ఫేర్ సొసైటీ పై శ్రీనివాసులు, ఫీల్డ్ ఆర్గనైజేషన్ గురుదేవి, పెద్ద మనుషులు సిద్దయ్య, రమణయ్య నాయుడు, శ్రీనాథ్, తదితరులు పాల్గొన్నారు.

## గండిపాలెం గురుకుల పాఠశాల నందు ఫ్రీ పబ్లిక్ పరీక్షలను పరిశీలిస్తున్న ఎంఈఓ



**ఉదయగిరి, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త:** జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గండిపాలెం, ఆంధ్రప్రదేశ్ గురుకుల పాఠశాల గండిపాలెం నందు పదవ తరగతి విద్యార్థుల ఫ్రీ పబ్లిక్ పరీక్షలను పరిశీలించిన అనంతరం విద్యార్థులకు తగు సూచ నలు సలహా ఇస్తూ పరీక్షలు ఇక నెల మాత్రమే ఉన్నాయి. కావున జాగ్రత్తగా చదువు కోవాలని విద్యార్థులకు చెదుతున్న ఉదయగిరి మండల విద్యాశాఖ అధికారి టి.వెంక టేశ్వర్లు ఎస్ఎస్‌సీ ఉదయగిరి మండల స్పెషల్ అధికారి డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ మణికుమార్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు అదే విధంగా పై అధికారులు ఆంధ్రప్రదేశ్ గురుకుల పాఠశాల గండిపాలెం నందు నిర్వహిస్తున్న ఎస్ఎస్‌సీ రెసిడెన్షియల్ కోచింగ్ సెంటర్‌ను కూడా పరిశీలించి విద్యార్థులు నూటికి నూరుశాతం అత్యుత్తమ ఫలితాలు సాధించే విధంగా తగు సూచనలు సలహాలు ఇచ్చారు.

## మహిళా టీచర్ పై దాడి, దోపిడీ

**- మూడు గంటల్లో ముద్దాయిని పట్టుకున్న పోలీసులు**



**నెల్లూరు క్రైమ్, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త:** గూడూరు రూరల్ మండల పరిధిలో సంచలనం రేపిన మహిళా ఉపాధ్యాయురాలిపై దాడి చేసి దోపిడీ చేసిన ఘటనలో పోలీసులు సత్వరమే స్పందించి మూడు గంటల్లోనే నిందితుడిని అదుపులోకి తీసుకున్నట్లు ఏఎస్పి సిహెచ్ సౌజన్య తెలిపారు. దాడి ఘటనలో గాయపడి చికిత్స పొందుతున్న టీచర్‌ను ఏ.ఎస్.పి గురువారం పరామర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లా డుతూ దాడి సమాచారం అందిన ఎస్పీ అజిత వేజెండ్ల ఆదేశాలతో వెంటనే క్రైమ్ టీమ్స్ స్పందించడం, ఎస్పీ సమన్వయం చేసుకుంటూ సూచనలు చేయడం వంటి చర్యలతో ముద్దయిని అదుపులో కి తీసుకొని విచారణ చేస్తున్నట్లు ఆమె తెలిపారు. బాలాయపల్లిలో టీచర్ గా పనిచేస్తున్న మహిళ గూడూరు టౌన్‌లో ఆటో ఎక్కి వెళుతుండగా, గూడూరు రూరల్ పరిధిలోని చీమర్తి దగ్గర మహిళపై ఆటో డ్రైవర్ దాడి చేసి మెడలోని బంగారు సరుడును లాక్కొని వెళ్లాడని పేర్కొన్నారు బాధిత మహిళ కూడా నిందితున్ని ధైర్య ంగా ఎదుర్కొని గాయపరిచిందని చెప్పారు. బాధిత మహిళ ఇచ్చిన ఫిర్యాదు మేరకు, జిల్లా యస్.పి. ఆదేశాలతో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి గంటల వ్యవధిలో ముద్దాయిని, ఆటోను గూడూరు రూరల్ పోలీసులు స్వాధీనం చేసుకున్నట్లు వెల్లడించారు. ప్రస్తుతం బాధిత మహిళను మెరుగైన చికిత్స కోసం నెల్లూరు కిమ్స్ హాస్పిటల్లో చేర్చామని, చికిత్స జరుగుతున్నట్లు ఆమె తెలిపారు.

## నాలుడు లేబర్ కోడ్‌లను రద్దు చేయలి



**ఉదయగిరి, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త :** మండల కేంద్రమైన ఉదయగిరిలో స్థానిక బస్టాండ్ సెంటర్ నందు రైతు సంఘం నాయకులు కాకు వెంకటయ్య ఆధ్వర్యంలో గురువారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వం మూడవ సారి అధికారంలోకి వచ్చిన తర్వాత చాలా దూకుడుగా వ్యహరిస్తూ 2025 నవంబర్ 21న లేబర్ కోడ్‌లను అమలు నోటిఫికేషన్లు జారీ చేసిందని, 2026 ఏప్రిల్ నుండి అమలుకు సిద్దమవుతున్నాయని వేతనాలు కోడ్‌లు అమలుకు వస్తే కార్మికులు ప్రమాదంగా మారుతాయని వెంటనే కోడ్‌లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అసంఘటిత కార్మికులకు పీఎఫ్ ఈఎస్ఐ ఇన్సూరెన్స్‌తో కూడిన సమగ్ర చట్టం కేంద్ర ప్రభుత్వం చేయాలన్నారు. సీపీఎస్ రద్దు పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలన్నారు. కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ టైం స్కేల్ రెగ్యులర్ చేయాలన్నారు. 200 రోజులు పని కల్పించాలని వారు డిమాండ్ చేశారు. కార్మికుల రక్తాన్ని కర్షకుల చెమట చుక్కలను ఉద్యోగస్తుల పని గంటలను దోపిడి చేస్తున్నారని తెలిపారు. లేబర్ కోడ్, వ్యవసాయ రంగంకు ద్రోహం చేసే నల్ల చట్టాలను రద్దు చేయాలని, సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం కార్మికుల కనీస వేతనం రూ.26వేలు ప్రభుత్వాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అనంతరం ఆయా సంఘాల కార్మికులతో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## అక్రమ సస్పెండ్ ను రద్దు చేయాలని మూడో రోజు ఎన్ఎంయుఏ యూనియన్ ఆందోళన



**ఉదయగిరి, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త :** మండల కేంద్రమైన ఉదయగిరి ఆర్టీసీ డిపోలో గురువారం ఎన్ఎంయుఏ యూనియన్ నాయకులు మూడవ రోజు ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఉదయగిరి ఆర్టీసీ డిపో కండక్టర్ సీహెచ్‌జే బాబును డీఎం సస్పెండ్ చేసిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో ఎన్ఎంయుఏ నాయకులు రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు సార్వత్రిక సమ్మెకు సంఘీభావం తెలుపుతూ అక్రమ సస్పెండ్ ఎత్తివేయాలని చేపట్టిన ఆందోళన కార్యక్రమం గురువారం మూడో రోజుకు చేరింది విధులకు హాజరై ముందుగా తెల్లవారుజామున సిబ్బంది ఎర్ర బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. దేశ వ్యాప్తంగా జరిగిన సార్వత్రిక సమ్మెకు సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ డిపో ఎన్ఎంయుఏ అధ్యక్ష, కార్యదర్శులు వెంకటేశ్వర్లు, శంకర్ నాగరాజు, ఫైరోస్, డిస్పాచ్ శ్రీను, బద్వేల్ శ్రీను, ఆళ్లగడ్డ రమణయ్య, కలీం టైర్ రమణారెడ్డి కాశిరెడ్డి, బద్వేల్ సుజాత, మాధవి, నాగమణి పాల్గొని జయప్రదం చేశారు.

## ప్రకృతి వ్యవసాయంపై సమావేశం



**కావలి, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త :** ప్రకృతి వ్యవసాయంపై కావలి డివిజన్ ఏడిఏ కార్యాలయంలో గురువారం సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో జిల్లా ప్రాజెక్టు మేనేజర్ కన్నయ్య పాల్గొని మాట్లాడుతూ రైతులతో ప్రకృతి వ్యవసాయం చేయించాలని, వ్యవసాయశాఖలో పనిచేస్తున్న సిబ్బంది తప్పనిసరిగా వ్యవసాయ మోడల్స్ ఏటిఎం ఏగ్రేడ్‌ను వేసి, దీనిపై కలిగే లాభాలను రైతులకు తెలపాలన్నారు. ప్రతి సిబ్బంది కష్టపడి రైతును మట్టి నమూనాలుపై అభినందించారు. ఈ నమూనాలకు గానూ శ్యాంపిల్‌కు రూ.100లు చెల్లించడం జరుగు తుందని తెలిపారు. ఏడిఏ నాగరాజు మాట్లాడుతూ పిఎండిఎస్ వేయడ వల్ల కలిగే ప్రయోజనాలతో పాటుగా పొలంలో వేసిన అనుభవాల గురించి వివరించారు. ఆర్టీసి రవిచంద్ర ప్రసాద్ మాట్లాడుతూ ప్రతి ఒక్క ప్రకృతి వ్యవసాయ రైతు మోడల్స్ వేసి నిరంతర ఆదాయం తీసే విధంగా తయారు చేయవలెనని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎఫ్ఏ వంశీ, ప్రకృతి వ్యవసాయ సిబ్బందిపాల్గొనడం జరిగింది.

## నూతన కార్మిక, పీఎఫ్ఆర్‌డీఏ చట్టాలను రద్దు చేయాలి

**- సార్వత్రిక సమ్మెకు పూర్తి మద్దతు - ఏపీ ఎన్‌జీవో రాష్ట్ర అధ్యక్షుడు ఏ. విద్యాసాగర్**





**నెల్లూరు కలెక్టరేట్, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త :** ఉద్యోగులు, కార్మికులు, పెన్షనర్ల హక్కులను దెబ్బతీసేలా అమలులోకి తీసుకొచ్చిన నూతన కార్మిక చట్టాలు, పీఎఫ్ఆర్‌డీఏ చట్టాలను కేంద్ర ప్రభుత్వం తక్షణమే రద్దు చేయాలని, అలాగే రాష్ట్ర ప్రభుత్వం వెంటనే వేతన సవరణ కమిటీని నియమించి సీపీఎస్ రద్దు దిశగా స్పష్టమైన చర్యలు చేపట్టాలని ఏపీ ఎన్‌జీవో అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, అఖిల భారత రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సమాఖ్య జాతీయ ఉపాధ్యక్షుడు శ్రీ విద్యాసాగర్ డిమాండ్ చేశారు. దేశవ్యాప్తంగా కేంద్ర కార్మిక, ఉద్యోగ సంఘాల పిలుపు మేరకు గురువారం ఏపీ ఎన్‌జీవో అసోసియేషన్ నెల్లూరు జిల్లా శాఖ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయ ఎదుట లంచ్ అవర్ డిమానిస్ట్రేషన్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన శ్రీయ విద్యాసాగర్ ఉద్యోగులను ఉద్దేశించి ప్రసంగించారు. జాతీయ స్థాయిలో ఉద్యోగులంతా జరుగుతున్న పరిణామాలు అన్నిటినీ గమనించి ఒక తాటి మీదకు రావాలని, గత రెండు దశాబ్దాలుగా ఉద్యోగుల ప్రయోజనాలకు వ్యతిరేకంగా జరుగుతున్న పరిణామాల దేశ వ్యాప్తంగా ఉద్యోగుల ఒదరూ ప్రతిఘటించాలని కోరారు. దేశవ్యాప్తంగా జరుగుతున్న ఉద్యోగుల సంక్షేమానికి విరుద్ధంగా ఉన్న నూతన కార్మిక చట్టాలు కార్మికుల హక్కులను కుదించే విధంగా ఉన్నాయని, ఉద్యోగ భద్రత, వేతన రక్షణ, సామాజిక భద్రత అంశాల్లో ఈ చట్టాలు అనేక అనిశ్చితులు సృష్టిస్తున్నాయని పేర్కొన్నారు. పీఎఫ్ఆర్‌డీఏ చట్టం ద్వారా పెన్షన్ వ్యవస్థను పూర్తిగా మార్కెట్ ఆధారంగా మార్చడం వల్ల ఉద్యోగుల భవిష్యత్తు అస్థిరతకు గురవుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. సీపీఎస్ విధానం కారణంగా ఉద్యోగులు పదవీ విరమణ అనంతరం తగిన భద్రత పొందలేకపోతున్నారని, పాత పెన్షన్ విధానం పునరుద్ధరణ కోసం రాష్ట్ర ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఉద్యోగుల భవిష్యత్తు భద్రత కోసం ఇది అత్యంత అవస రమని ఆయన స్పష్టం చేశారు. అలాగే, పెరుగుతున్న ధరల దృష్ట్యా వేతన సవరణ కమిటీని ఆలస్యం చేయకుండా వెంటనే నియమించి ఉద్యోగుల వేతనాలను సవరించాలని ప్రభుత్వాన్ని కోరారు. కేంద్ర కార్మిక, ఉద్యోగ సంఘాలు ఇచ్చిన సార్వత్రిక సమ్మెకు మద్దతుగా రాష్ట్రవ్యాప్తంగా ఉద్యోగులు మధ్యాహ్న భోజన విరామ సమయంలో నిరసనలు తెలియజేస్తూ సంఘీభావం ప్రకటిస్తున్నారని తెలిపారు. ఇది ఉద్యోగుల హక్కులపరిరక్షణ కోసం చేపట్టిన ప్రజాస్వామ్యపరమైన పోరాట మని పేర్కొన్నారు. పబ్లిక్ సెక్టార్ గురుకుల ఉద్యోగుల పదవీ విరమణ వయస్సు 62 సంవత్సరాల పెంచా లని కోరారు. మేము 57 ప్రకారం 11,000 మంది ఉద్యోగులను ఓపిఎస్‌లోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు. కాంట్రాక్టు ఉద్యోగులను క్రమబద్ధీకరించడంతో పాటు అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలను వర్తింపజే యాల న్నారు. వార్డు సచివాలయ ఉద్యోగులకు నోషనల్ ఇంక్రిమెంట్లు, పదోన్నతుల్లో జరుగుతున్న నష్టాన్ని భర్తీచేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఉద్యోగులకు నష్టం కలిగించే ఎలాంటి చట్టాలునైనా, నిబంధనలునైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకొస్తే వాటిని ప్రతిఘటించి ఉద్యోగులకు న్యాయం జరిగేలా చూసేందుకు ఏపీ ఎన్‌జీ జీవో సంఘం పూర్తి బాసటగా నిలుస్తుందన్నారు. ఏపిఎన్‌జిజిఓస్ అసోసియేషన్, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా బందారుపల్లి వెంకటేశ్వర్లు, జిల్లా అధ్యక్షులు, గాదిరాజు రామకృష్ణ, జిల్లా కార్యదర్శి, సహాధ్యక్షుల ఆంజనేయ వర్మ, రాజేంద్ర ప్రసాద్, సతీష్, తోట మల్లికార్జున, లక్కకుల పెంచల య్య బ్రహ్మేశ్వర్ రావు, రాజేంద్ర మరియు నెల్లూరు నగర అధ్యక్ష కార్యదర్శులు రామకృష్ణ, కృష్ణ కుమార్, సీఐటీయూ జిల్లా అధ్యక్షులు అజయ్ కుమార్, కార్యదర్శులు శ్రీనివాసులు పెద్ద సంఖ్యలో ఉద్యోగులు పాల్గొ న్నారు పాటు వివిధ ఉద్యోగ సంఘాల నాయకులు, జేఏసి నాయకులు, కార్మిక సంఘాల నాయకులు, ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## హక్కుల కోసం గళమెత్తిన కార్మికులు సిపిఎం పార్టీ కార్యాలయం నుండి పెద్ద ఎత్తున ర్యాలీ



**బుచ్చి ఫిబ్రవరి 12 ప్రభాతవార్త** హక్కుల కోసం గళమెత్తిన కార్మికులు తాము పోరాడి సాధించుకున్న హక్కులను కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం రద్దు చేయడాన్ని నిరసిస్తు సిఐటియు ఆద్వర్యంలో కార్మికులు రైతులు ప్రజా సంఘాలు వెలుగెత్తాయి. జాతీయ స్దాయిలో సార్వత్రిక సమ్మెలో భాగంగా గురువారం బుచ్చిరెడ్డిపాళెంలో సిపిఎం పార్టీ కార్యాలయం వద్ద నుండి అంబేద్కర్ విగ్రహం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతు తాము పనిచేస్తున్న రంగాల్లో తాము ఎదుర్కుంటున్న సమస్యలను సభాముఖంగా తెలియజేశారు. స్కీం వర్కర్లందరిని ప్రభుత్వ ఉద్యోగులుగా గు ర్తించి కనీస వేతనం 26 వేల రూపాయాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. సిఐటియు నాయకులు మా ట్లాడుతు కార్మికుల పాలిటి శాపంగా ఉన్న నాలుగు లేబర్ కోడ్స్ అమల్లోకి వస్తే బానిసలుగా బతకాల్సి వ స్తుందని తెలిపారు. నాలుగుకోడ్స్ రద్దు చేసేంత వరకు తమ ఆందోళనలు కొనసాగుతాయని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో సిఐటియు అధ్యక్ష కార్యదర్శులు దాసరి రాధయ్య, చల్ల కొలుసు మల్లికార్జున, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు జొన్నలగడ్డ వెంకమరాజు, రైతు సంఘం నాయకులు గండవరపు శ్రీనివాసులు, రైతు సంఘం నాయకులు పుత్తేటి మల్లికార్జున, పోతంశెట్టి శ్రీనివాసులు, వ్యవసాయకార్మిక సంఘం నాయకులు తంబి రమణయ్య, సిఐటియు నాయకులు ఎల్‌వి శేషమ్మ, అన్నపూర్ణమ్మ, పద్మ, రమణమ్మ, కార్యకర్తలు, ప్రజా సంఘాల నాయకులు, కార్యకర్తలు పాల్గోన్నారు.

## జీతాల కోసం ఉద్యోగుల నిరసన



కోట,ఫిబ్రవరి 12ప్రభాతవార్త: కోట మండలం విద్యానగర్‌లోని ఎన్‌బికెఆర్ ఇంజినీరింగ్ కళాశాల ఉద్యోగులు (టీచింగ్ స్టాఫ్) గురువారం నిరసన వ్యక్తం చేశారు. కళాశాల నుంచి ర్యాలీగా బయలుదేరి గాంధీబొమ్మ సెంటర్‌కు చేరుకు న్నారు. అక్కడ కొంతసేపు నినాదాలు చేశారు. ఈ సంద ర్భం గా వారు మాట్లాడుతూ గత కొన్ని నెలలుగా తమకు యాజ మాన్యం జీతాలు ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కుటుంబాలు గడవడం కష్టంగా మారిందన్నారు. పలుమార్లు యాజమాన్యం దృష్టికి తీసుకెళ్లినా ప్రభుత్వం రీయింబర్స్‌మెంట్ బకాయిలు విడుదల చేయలేదని చెప్తూ వచ్చారని వాపోయారు. తమకు జీతాలు ఇచ్చేవరకు విధులకు వెళ్లబోమని చెప్పారు.

## చుంచులూరు ఉన్నతపాఠశాలలో శుభదిన్ భోజన్ కార్యక్రమం



మర్రిపాడు,ఫిబ్రవరి12,ప్రభాతవార్త: మండలంలోని చుంచులూరు ఉన్నతపాఠశాలలో శుభదిన్ భోజన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈకార్యక్రమంలో భాగంగా గ్రామానికి చెందిన తిరుపతిలోని బాలాజీ టింబర్స్ అధినేత కంచిరాము పుట్టినరోజు సందర్భంగా వారి కుమార్తె మన్విత, అల్లుడు రాగదీప్‌లు విద్యార్థులకు రుచికరమైన విందుభోజనాన్ని ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా పాఠశాల ప్రధానోపా ధ్యాయుడు విజయభాస్కర్ మాట్లాడుతూ కొన్ని ప్రత్యేకమైన సందర్భాల్లో దాతలు ముందుకు వచ్చి విద్యార్థులకు విందు భోజనాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ఈకార్యక్రమంలో విశ్రాంత మండల విద్యాశాఖాధికారి జొన్నా సత్యనారాయణ, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బిట్రగుంట జూనియర్ కళాశాల 43 వ వార్షికోత్సవం



బిట్రగుంట ఫిబ్రవరి 12 ప్రభాతవార్త : బోగోలు మండలం బిట్రగుంట లోని ప్రభుత్వ జూనియర్ కళాశాల నందు గురువారం 43వ వార్షికోత్సవాన్ని కళాశాల అధ్యాపకులు విద్యార్థులు ఘనంగా నిర్వహించారు. ముందుగా సరస్వతి పూజలు నిర్వహించి విద్యార్థులకు పరీక్షలకు అవసరమైన పాడ్లను పెన్నులను విద్యార్థులకు అందజేశారు. విద్యార్థులకు నిర్వహించిన ఆటల పోటీలలో విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డా.జి శ్రీనివాసరావు మాట్లాడుతూ విద్య అనేది వ్యక్తిత్వ వికాసానికి పునాదిఅని. అటువంటి పవిత్రమైన లక్ష్యంతో స్థాపించబడిన మా జూనియర్ కళాశాల నేటితో 43 సంవత్సరాల ఘన చరిత్రను విజయవంతంగా పూర్తి చేసుకుని 44వ సంవత్సరంలోకి అడుగిడుతోంది అన్న విషయం ఎంతో గర్వకారణం అని, గత నాలుగు దశాబ్దాలుగా ఈ కళాశాల విద్యార్థులకు కేవలం పాఠ్యాంశాలనే కాకుండా నైతిక విలువలు, క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు నేర్పుతూ సమాజానికి ఉత్తమ పౌరులను అందిస్తోందిఅని, అనుభవజ్ఞులైన అధ్యాపక వర్గం, ఆధునిక సదుపాయాలు, విద్యార్థి కేంద్రిత బోధన విధానాలతో ఈ కళాశాల అనేక మంది విద్యార్థుల జీవితాల్లో వెలుగులు నింపింది. విద్యా రంగంలోనే కాకుండా క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలు, పోటీ పరీక్షలలో మా విద్యార్థులు సాధించిన విజయాలు ఈ కళాశాల ప్రతిష్ఠను మరింత పేరు ప్రఖ్యాతినీ పెంచాయి. ఈ స్థాయికి చేరుకోవడంలో అధ్యాపకులు, విద్యార్థులు, తల్లిదండ్రులు కృషి అమూల్యమైనది ఆయన తెలిపారు. ఈ 43వ వార్షికోత్సవం సందర్భంగా గతాన్ని స్మరించుకుంటూ, వర్తమానాన్ని విశ్లేషిస్తూ, భవిష్యత్తును మరింత ఉజ్వలంగా తీర్చిదిద్దుకునే సంకల్పంతో ముందుకు సాగుదాం. విద్యార్థులు విద్యా రంగంలో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని మంచి ఉద్యోగాలలో స్థిరపడాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమం లో మండల టీడీపీ కన్వీనర్ ఎం. నాగేశ్వరావు, దాత పరిమి సీతారామయ్య, అధ్యాపకులు, అధ్యాపకేతార సిబ్బంది, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## కార్మిక వ్యతిరేక చట్టాలను అవలంబిస్తున్న కేంద్ర ప్రభుత్వం




కావలి, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త : కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న నాలుగు లేబర్‌కోడ్ చట్టాలను పూర్తిగా వ్యతిరేకిస్తున్నట్లు కావలి భారతీయ జీవిత భీమా సంస్థలో పనిచేస్తున్న ఏఐఐఈఏ కార్యదర్శి బి.సాయి నాథ్‌సింగ్ తెలిపారు. దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో గురువారం జీవితభీమా సంస్థలో పనిచేస్తున్న ఏఐఐఈఏ సభ్యులు శాతం పాల్గొని విధులను బహిష్కరించి నిరసన ప్రదర్శన చేశారు. ఈసందర్భంగా సాయినాథ్ సింగ్ మాట్లాడుతూ కేంద్రంలోని ఎన్‌డిఏ ప్రభుత్వం అమలు చేస్తున్న నాలుగు లేబర్ చట్టాలను తాము పూర్తిగా వ్యతిరేకిస్తున్నట్లు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను ఖండిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏసిఐఈయు కావలి అధ్యక్ష, కార్యదర్శి, సభ్యులు పాల్గొని విజయవంతం చేశారు.

## నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని కావలిలో నిరసన ప్రదర్శన



కావలి, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త : నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని, దేశవ్యాప్త సమ్మెలో భాగంగా స్థానిక ఏరియా వైద్యశాల నుంచి శ్రీ పొట్టి శ్రీరాములు విగ్రహం మీదుగా ఆర్టీసీ బస్టాండ్ వరకు వామపక్షాల నాయకులు, కార్మిక సంఘాల నాయకులు గురువారం సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా వామపక్ష పార్టీల నాయకులు, కార్మికనేతలు మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం 29 కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్‌లుగా మార్చిందని దీంతో కార్మికులు పోరాడి సాధించుకొన్న హక్కులను కోల్పోతారన్నారు. 29 కార్మిక చట్టాలను పునరుద్దరించాలని డిమాండ్ చేశారు. నూతనంగా ప్రవేశపెట్టిన జిరామ్‌జి పథకాన్ని రద్దు చేసి, మహాత్మగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి చట్టాన్ని తిరిగి పునరుద్ధరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు రెహనాబేగం, పసుపులేటి పెంచలయ్య, సిపిఎం తాళ్లూరు మాల్యాద్రి,సిపిఐ దామ అంకయ్య, అడ్వకేట్ కరవది మాల్యాద్రి, ఏఐటియుసి మల్లి అంకయ్య, దుర్గాబాబు, ఏఐఎస్ఎఫ్ లక్కిరెడ్డి, సీఐటీయు సంఘటన ఎల్.శ్యామల మరియు టియుసిసి, ఏఐఐఈఏ తదితర కార్మిక సంఘాల నేతలు పాల్గొన్నారు.

## సమాజ జాగృతి " సంత్ రవిదాస్ "



బుచ్చి ఫిబ్రవరి12 ప్రభాతవార్త : సమనత్వ ఆమానవత్వం కులనిర్మూలన కోసం గేయాల ద్వారా సమాజాన్ని జాగృతం చేసిన మహనీయుడు సంత్ రవిదాస్ అని సామాజిక సమరసత వేదిక జిల్లా అధ్యక్షులు నేలనూతల శ్రీధర్ అన్నారు. బుచ్చిరెడ్డిపాలెం పెదూర్పు శ్రీగోపాలకృష్ణయ్య పాఠశాలలో గురువారం సామాజిక సమరసతా వేదిక ఆధ్వర్యంలో సంత్ రవిదాస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు అంబేద్కర్ మీరాబాయి వంటి ఎందరికో ప్రేరణ ఇచ్చిన వ్యక్తిగా చరిత్రలో నిలిచిపోయారన్నారు. అంతరానితనం,వివక్ష కోసం నాలుగు శతాబ్దాల నాడే సమాజాన్ని మేలు కొలిపారన్నారు.భగవంతునికి నామస్మరణే కాని ఆడంబరాలు ముఖ్యం కాదని తన గీతాల ద్వారా వాటి చెప్పి అందరిలో ఆధ్యాత్మికతను ప్రభోదించారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సామాజిక సమరసతా వేదిక అధ్యక్షులు టి. నరసింహమూర్తి,కార్యదర్శి గండికోట సుధీర్ కుమార్,ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## లేబర్ కోడ్‌లను రద్దు చేయాలి






కోవూరు,ఫిబ్రవరి 12 ప్రభాతవార్త : దేశవ్యాప్తంగా జరుగుతున్న సార్వత్రిక సమ్మెకు మద్దతుగా గురువారం కోవూరు బజార్ సెంటర్‌నుంచి తహసీల్దార్ కార్యాలయం వరకు అంగన్‌వాడీ, ఆశా, భవన నిర్మాణ కార్మికులు, రైతులు పెద్ద ఎత్తున నినాదాలతో ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా జిల్లా ప్రజాసంఘాల నేత ఎం. మోహన్‌రావు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన లేబర్ కోడ్‌ల వాలన కార్మికులు ఉద్యోగుల హక్కులను హరించే విధంగా ఉన్నాయని పేర్కొన్నారు. పని గంటలు పెంచడం, ఉద్యోగ భద్రతను తగ్గించడం , కార్మిక సంఘాల పాత్రను బలహీన పరచడమే ఈ చట్టాల ప్రధాన లక్ష్యమన్నారు. రానున్న రోజుల్లో కార్పొరేట్ సంస్థలకు మేలుచేసే ఈ లేబర్ కోడ్‌లను వెంటనే ప్రభుత్వం వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. అఖిల భారత సమ్మెకు మద్దతుగా ప్రజా విధానాలను వ్యతిరేకిస్తూ ప్రజలు, కార్మికులు, రైతులు, ఉద్యోగులు ప్రజాసంఘాలు మద్దతుగా నిలిచి ఈ సమ్మెను జయప్రదం చేశారన్నారు. అనంతరం డిప్యూటీ తహసీల్దార్ బషీర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో వివిధ ప్రజాసంఘాల నేతల సుజాతమ్మ, శేషయ్య, బుజ్జయ్య, హరి, ఎస్‌కే బాబు, సురేష్, అఫ్రోజ్, చాన్‌బాషా, సుబ్బారావు, శ్రీనివాసులు, ఫాతిమా, యస్థాని, తదితరులు ఉన్నారు.

## స్పర్శ లెప్రసీపై అవగాహన తప్పనిసరి



కోవూరు,ఫిబ్రవరి 12 ప్రభాతవార్త : కోవూరులోని వశిష్ట ఆంగ్ల మాధ్యమ పాఠశాలలో గురువారం స్పర్శ లెప్రసీ కార్యక్రమంపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డీపీఎంఓ నరసారెడ్డి మాట్లాడుతూ ఈ కార్యక్ర మం జనవరి 30న అధికారికంగా ప్రారంభించబడి ఫిబ్రవరి 13 వరకు కొనసాగుతుందన్నారు. ప్రధానంగా కుష్టు వ్యాధి నిర్మూలించడం, దీనిపై ప్రాథమిక దశ నుంచి అవగాహన కల్పించడం అపోహ తొలగించడానికే అన్నారు. చర్మ సంబంధిత సమస్యలు ఉన్న వారు ముందస్తు సమీపంలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వెళ్లి పరీక్షలు నిర్వహించుకోవాలని సూచించారు. అనంతరం ప్రతిజ్ఞ చేపట్టారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ ఇలియాజ్, పాఠశాల కరస్పాండెంట్ కోదూరు రాధికారెడ్డి, హెచ్‌ఎస్ విజయమ్మ, ఎంఎల్‌హెచ్‌పీ షాలిని, ఏఎన్‌ఎం సుమతి, హెచ్‌ఎస్ సురేష్, ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉన్నారు.

## ఎఫ్‌ఎన్‌హెచ్‌డబ్ల్యు కార్యక్రమంపై అవగాహన

కావలి, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త : డిఆర్‌డిఏ, ఆర్‌వైఎస్‌ఎస్ సమన్వయ సహకారంతో కావలి, దగ్గగిరి, కందుకూరు, వలేటివారిపాలెం, లింగసముద్రం మండలాలకు ఎఫ్‌ఎన్‌హెచ్‌డబ్ల్యు(ఆహారము, పోషణ, ఆరోగ్యము, పరిశుభ్రత) కార్యక్రమాల మీద కొనిన మోడల్ గ్రామాలను ఎంపిక చేసి వారికి గురువారం కావలి సమాఖ్య సెంటర్ నందు శిక్షణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈకార్యక్రమంలో ఐదు మండలాల నుంచి స్వయం సహాయక సంఘ సభ్యులు సబ్‌కమిటీలు, ఐసిఆర్‌పిలు వివోఏలు, కమ్యూనిటి కోఆర్డినేటర్‌లు మరియు ఐదు మండలాల ఏపిఎంలు కావలి క్రిష్ణారావు, దగదర్తి లలిత, కందుకూరు సురేష్, ఒలేటివారిపాలెం శ్రీను, ఆర్‌వైఎస్‌ఎస్ సిబ్బంది డిఆర్‌డిఏ జిల్లా ఐబి అసిస్టెంట్ ప్రాజెక్టు మేనేజర్ ప్రసాద్, డిపిఎంఎల్‌హెచ్ భానుప్రకాష్, జిల్లా యాంకర్ పర్సన్ విజయలక్ష్మి, డిపిఎం కన్నయ్య, ఏడిపిఎం రవిచంద్ర ప్రసాద్, జేపిఈ కోటేశ్వరరావు, హెచ్‌ఎన్‌ఎస్ ఎఫ్‌ఎఫ్‌లు కావలి సుధా, కందుకూరు వంశీ, దగదర్తి సౌజన్య, 5మండలాల కమ్యూనిటీ కోఆర్డినేటర్లు 25గ్రామాల విఓఏలు పాల్గొనడం జరిగింది.

## లోవోల్టేజ్ సమస్యకు చెక్.. 37.10 లక్షలతో కొత్త ట్రాన్స్‌ఫార్మర్ల ప్రారంభం



నెల్లూరు రూరల్ ఫిబ్రవరి 12 ప్రభాతవార్త నియోజ కవర్గ పరిధిలోని 27, 28, 29వ డివిజన్‌లలో 37 లక్షల 10 వేల రూపాయల వ్యయంతో నూతనంగా ఏర్పాటు చేసిన విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్లను స్థానిక కార్పొరేటర్లు భీమినేని మురహరి, చెక్క అహల్య ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయ కులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి పాల్గొన్నారు. ప్రజా బాటలో భాగంగా ఈ ప్రాంతాలకు వచ్చిన సమయంలో స్థానికులు ఎదుర్కొంటున్న లో వోల్టేజ్ సమస్యను రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా, వెంటనే స్పందించిన ఎమ్మెల్యే అధికారులతో చర్చించి సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టారు. దాంతో నెల్లూరు రూరల్ పరిధిలో లోవోల్టేజ్ సమస్య ఉన్న ప్రాంతాల్లో మొత్తం 11 డివిజన్‌లలో 1 కోటి 40 లక్షల రూపాయలతో 100 కేవీఏ మరియు 300 కేవీఏ సామర్థంతో 15 నూతన ట్రాన్స్ ఫార్మర్లు ఏర్పాటు చేసి ప్రారంభించారు. కూటమి ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆశీస్సులు, సహకారాలతో రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి సారథ్యంలో నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో వందల కోట్ల రూపాయల నిధులతో అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి తెలిపారు. అభివృద్ధి మరియు సంక్షేమాన్ని రెండు కళ్లలా భావిస్తూ ప్రభుత్వం ముందుకు సాగుతోందని పేర్కొన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి సహకారంతో నెల్లూరు రూరల్‌ను అభివృద్ధి పథంలో నడిపిస్తున్న ఎమ్మెల్యే శ్రీధర్ రెడ్డి గారికి, కూటమి ప్రభుత్వానికి ప్రజల ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇన్‌చార్జ్‌లు, కోక్లస్టర్ ఇన్‌చార్జ్‌లు, డివిజన్ అధ్యక్షులు, టీడీపీ, బీజేపీ, జనసేన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల సూచనలతోనే అభివృద్ధి పనులు వేగవంతం



నెల్లూరు రూరల్ ఫిబ్రవరి 12 ప్రభాతవార్త : నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో రూ.27 కోట్ల వ్యయంతో చేపట్టిన 240 అభివృద్ధి పనులు శరవేగంగా కొనసాగుతున్నాయని టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి తెలిపారు. ఈ పనుల్లో భాగంగా 29వ డివిజన్ గాంధీనగర్‌లో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలను నగర కార్పొరేషన్ అధికారులతో కలిసి ఆయన పరిశీలించారు. గత నెల 24వ తేదీన స్థానిక ప్రజల చేతుల మీదుగా ఈ 240 అభివృద్ధి పనులకు శంకుస్థా పనలు చేయించామని, ఇచ్చిన మాట ప్రకారం 60 రోజుల్లో పనులను పూర్తి చేసి ప్రజలకు అందజేస్తామని ఆయన స్పష్టం చేశారు. ఇప్పటికే మొత్తం పనుల్లో 121 కాంక్రీట్ పనులు పూర్తై క్యూరింగ్ దశలో ఉన్నాయని వెల్లడించారు. నెల్లూరు రూరల్‌లో కూటమి ప్రభుత్వం అభివృద్ధినే అజెండాగా తీసుకుని ముందుకు సాగుతోందని, ప్రజల సూచనలు-సలహాల మేరకే పనులు అమలు చేస్తున్నామని గిరిధర్ రెడ్డి పేర్కొన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. ఈ అభివృద్ధికి సహకరిస్తున్న ముఖ్యమంత్రివర్యులు నారాచంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రివర్యులు పవన్ కళ్యాణ్, రాష్ట్ర మంత్రి నారా లోకేష్, జిల్లా మంత్రులు పొంగూరు నారాయణ, ఆనం రామనారాయణ రెడ్డి, నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, టీడీపీ పార్లమెంటరీ అధ్యక్షుడు బీద రవిచంద్ర తదితరులకు నెల్లూరు రూరల్ ప్రజల తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అలాగే రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి నాయకత్వంలో నియోజకవర్గ అభివృద్ధి మరింత వేగంగా జరుగుతోందన్నారు. క్లస్టర్ ఇంచార్జులు, కో క్లస్టర్ ఇంచార్జులు, డివిజన్ అధ్యక్షులు, టీడీపీ, బీజేపీ, జనసేన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## దేవాలయాల ప్రతిష్టను కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యత



కావలి, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త : దేవాలయాల ప్రతిష్టను కాపాడటం ప్రతి ఒక్కరిబాధ్యతని, లడ్డు ప్రసాదంలో కల్తీ చేపట్టిన వారిని కఠినంగా శిక్షించాలని భక్తుల విశ్వాసాన్ని కాపాడాలని కావలి పట్టణ కూటమి నాయకులు డిమాండ్ చేశారు. లడ్డులో కల్తీ జరగనే లేదని, వైసిపి నాయకులు చేస్తున్న ప్రచారంపై వారు మండిపడ్డారు. పట్టణంలోని టిడిపి కార్యాలయంలో గురు వారం నిర్వహించిన విలేకర్ల సమావేశంలో పలువురు టిడిపి నేతలు మాట్లాడుతూ 2019-24మధ్య రాష్ట్రం లో వైసిపి అధికారంలో ఉన్న సమయంలో పాలన కల్తీ, అవినీతి, అక్రమాలతో నడిచిందన్నారు. తిరుమల లడ్డు వ్యవహారంపై కల్తీ నెయ్యి సరఫరా, మద్యం వ్యాపారాల్లో అవకతవకలు, హవాలా లావాదేవీలు వంటి అంశాలపై విమర్శలు గుప్పించారు. తిరుమలలో తయారయ్యే లడ్డుల్లో ఉపయోగించిన నెయ్యి విషయంలో అనుమానాలు ఉన్నాయని ఈ అంశంపై సిట్ దర్యాప్తు నివేదిక ప్రభుత్వానికి సమర్పించబడిందని తెలిపారు. నివేదికల్లో కల్తీ నెయ్యి సరఫరా జరిగినట్లు ఆదారాలు ఉన్నాయని వారు పేర్కొన్నారు. కొన్ని వర్గాలు జంతువుల కొవ్వు లేదని చెప్పి ప్రజలను తప్పుదారి పట్టించే ప్రయత్నం చేస్తున్నాయని ఆరోపించారు. కల్తీ జరిగిందా లేదా అన్నది రాజకీయంగా కాకుండా నిజాల ఆదారంగా పరిశీలించాలని వారు అన్నారు. తప్పు చేసిన వారు ప్రజలకు క్షమాపణ చెప్పాలని దేవాలయాల పవిత్రతను కాపాడడంలో రాజకీయాలకు అతీతంగా అందరూ బాదయత వహించాలని కోరారు. ప్రసుతతం అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వం పారదర్శకంగా వ్యవహరిస్తోందని సిట్ నేవేదికలు మరియు దర్యాప్తు సంస్థల ఆధారంగా చర్యలు కొనసాగుతున్నాయని తెలిపారు. టిడిపి కావలి పట్టణ అధ్యక్షులు గుత్తికొండ కిషోర్, ప్రధానకార్యదర్శి జ్యోతిబాబు రావు, జనసేన పట్టణఅధ్యక్షులు పొబ్బాసాయివితల్, టిడిపి నాయకులు ఏగూరి చంద్రశేఖర్, కండ్లగుంట మధుబాబునాయుడు, ఉప్పుటూరి బాలగురుస్వామి, తటపర్తి వాసు, తిరి వీధి ప్రసాద్,చవలరామక్రిషణ, దేవరకొండ శ్రీను, దాపులూరి దేవకుమార్, వల్లేరి వెంకటకిరణ్ పాల్గొన్నారు.

## 8వేల ఆర్థికసాయాన్ని అందజేసిన సంయుక్త సేవాసంస్థ



కావలి, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త : బుడంగుంట గిరిజన కాలనీలో అనారోగ్యం కారణంగా ఇబ్బందులు పడుతున్న చలంచర్ల యశోద మెరుగైన వైద్యం చేయించుకోవడానికి సంయుక్త సేవా సంస్థ సభ్యులు మార్టూరు పరమేశ్వరి, కె.శ్రీని వాసరావు, గంధం ప్రసన్నాంజనేయులు, జి.శాంతి వర్ధన్, లంకపల్లె శ్రీనివాసరావు, ఎన్.ప్రమీ లారాణి, అంజాద్ అలీ, జి.కళ్యాణి, డాక్టర్ పి.పద్మజ, ఎం.విశాలాక్షి జి.లిఖితల సహకారంతో గురువారం 8వేలు ఆర్థికసాయాన్ని డాక్టర్ పి.పద్మజ చేతుల మీదుగా అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ పద్మజ మాట్లాడుతూ అనారోగ్యం కారణంగా ఇబ్బందులు పడుతున్న యశోదమ్మ పరిస్థితి తెలుసుకున్న సంయుక్త సేవా సంస్థ సభ్యులు ఆమె వైద్యఖర్చుల నిమిత్తం ఆర్తికసాయంచేసి మానవత్వాన్ని చాటుకుంటున్నారని తెలిపారు. సాయం అందజేసిన అందరికి దన్యవాదాలుతెలిపారు.సంయుక్త సేవాసంస్థవ్యవస్థాపక అద్యక్షుడు సురేంద్ర పాల్గొన్నారు.

## శివరాత్రి ఏర్పాట్లపై కో ఆర్డినేషన్ మీటింగ్



సంగం ఫిబ్రవరి 12 ప్రభాతవార్త శివరాత్రి ఏర్పాట్లపై సంగం శివాలయంలో ముందస్తు కో ఆర్డినేషన్ మీటింగ్ నిర్వహించారు. తహసిల్దారు సోమ్లానాయక్ నేతృత్వంలో ఎంపిడిఒ షాలెట్, ఎస్ ఐ రాజేష్ ఆలయ ఈఓ రఘురామయ్య, ఆలయ నిర్వాహకులు కరుణాకర్‌రెడ్డి సెక్రటరీ నరసయ్య ఈ సమావేశంలో పాల్గొన్నారు. శివరాత్రి సందర్భంగా భక్తుల రద్దీ దృష్ట్యా క్యూలెన్లు,భద్రతా చర్యలు,ట్రాఫిక్ నియంత్రణ, వైద్యసదుపాయాలు, త్రాగునీరు పారిశుద్ధ్యంవంటి ఏర్పాట్లుపై అధికారులు చర్చించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని తహసిల్దారు సోమ్లానాయక్ సూచించారు. శాంతియుతంగా,భద్రతతో శివరాత్రి వేడుకలు నిర్వహించేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని సూచించారు.

## చదవడం రాయడంపై ప్రత్యేక దృష్టి సారించాలి



కోవూరు,ఫిబ్రవరి 12 ప్రభాతవార్త : ప్రాథమిక దశ నుంచి ప్రతి విద్యార్థి చదవడం రాయడంపై ప్రత్యేక దృష్టి సారించాలని ఎంఈవో-2 వై. చెంచులక్ష్మమ్మ అన్నారు. కోవూరు మండలం చెర్లోపాలెం ప్రాథమిక పాఠ శాలను గురువారం ఆమె ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి విద్యార్థి ప్రాథమిక దశ నుంచి ప్రశ్నించే తత్వాన్ని అలవరుచుకోవలన్నారు. తెలియని విషయాలను ఉపాధ్యాయుల ద్వారా తెలుసుకుని అభివృద్ధిలోకి రావాలన్నారు. అనంతరం పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు పలు సూచనలు చేశారు.

## బాలిక మృతి తీవ్రంగా కలిచివేసింది

– టీడీపీ నేత మదీనా ఇంతియాజ్



కోవూరు,ఫిబ్రవరి 12 ప్రభాతవార్త : కోవూరు మండలంలోని గుమ్మలదిబ్బ కొత్త కాలనీలో ఇటీవల బాలిక మృతిచెందిన ఘటన అత్యంత బాధాకరమని ఇది తననెంతో కలిచివేసిందని, టీడీపీ నేత మదీనా వాచ్ కంపెనీ అధినేత ఇంతియాజ్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి తన సానుభూతిని తెలిపారు. బిడ్డను కోల్పయిన తల్లిదండ్రులను ఓదార్చి ఈ ఘటనకు బాధ్యులైన నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని పోలీస్ బృందంకు విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. విచారణలో పోలీస్ బృందంకు పూర్తిగా స్పందించి బాధిత కుటుంబానికి మద్దతుగా నిలిచిందన్నారు. కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి ఆ కుటుంబానికి అండగా నిలవడం తనకెంతో ఆనందంగా ఉందన్నారు. తనవంతుగా ఆర్థిక సహాయం అందిస్తామని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. ఏఅవసరం వచ్చిన తనను నేరుగా సంప్రదించవచ్చని భరోసా ఇచ్చారు. తాను వేరే ఊరిలో ఉన్నం దున సకాలంలో రాలేకపోయానని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు.

## నూతన సాంకేతిక పద్ధతులపై అవగాహన పెంచుకోవాలి



కోవూరు,ఫిబ్రవరి 12 ప్రభాతవార్త : ఇంజనీరింగ్ సాంకేతిక విభాగంలో వస్తున్న నూతన మార్పులపై విద్యార్థులు పూర్తిస్థాయిలో అవగా హన చేసుకోవాల్సిన అవసరం ఉందని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రీనివాస్ అన్నారు. మం డలం గంగవరం గ్రామంలోని గీతాంజలి ఇంజ నీరింగ్ కళాశాలలో ఐబీఎం ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, ఐసీటీ అకాడమి సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అడ్వాన్స్డ్ ఐటీ స్కిల్స్ ట్రైనింగ్ ఫేజ్ 2 కార్యక్రమాన్ని గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డేటా అనలిటిక్స్ వంటి ఆధునిక నైపుణ్యాలను నేర్చకోవడం విద్యార్థుల విజయవంతమైన కెరీర్‌కు అత్యంత అవసరమని తెలిపారు. ట్రైనింగ్ ప్లేస్‌మెంట్ డైరెక్టర్ వై. దినకర్ మాట్లాడుతూ కార్పొరేట్ రంగాల అవసరాలను విద్యార్థులు సాంకేతికంగా ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. వర్క్‌షాప్‌పై అకడమిక్ డీన్ డాక్టర్ పి. బాబు విద్యార్థులకు వివరించారు. సీనియర్ టెక్నికల్ ట్రైనర్ ఎం. దీప, ఐసీటీ అకాడమి రిలేషన్ షిప్ మేనేజర్ ఎం. నాగేశ్వరయ్య, ప్రాజెక్టు కోఆర్డినేటర్ డి. ప్రశాంత్, విభాగాధిపతులు, అధ్యాపకులు, విద్యార్థులు ఉన్నారు.

## కార్మిక సంఘాల ఆధ్వర్యంలో సమ్మె



దగదర్తి, ఫిబ్రవరి12, ప్రభాతవార్త : నూతన లేబర్ కోడ్‌లను వెంటనే రద్దు చేయాలని ఎనిమిది గంటల పని విధానాన్ని కొనసాగించి వ్యవసాయ కార్మిక చట్టాలను అమలు చేసి కనీస వేతన చట్టం అమలు చేయాలని గురువారం కార్మికసంఘాల ఆధ్వర్యంలో మండలంలో సమ్మె విజయవంతంగా నిర్వహించారు. మండల కేంద్రమైన దగదర్తిలోని పోస్టాఫీసు, బ్యాంకులను మూయించారు. ర్యాలీనిర్వహించి తహసీల్దార్ కార్యాలయం వద్ద నిరసన చేపట్టారు. అనంతరం కార్మికులకు వ్యతిరేకంగా ఉన్న చట్టాలను రద్దు చేయాలని కోరుతూ డిప్యూటీ తహసీల్దార్ భాగ్యలక్ష్మికి వినతిపత్రం అందజేశారు. సీఐటీయు మండల కార్యదర్శి వంటేరు సుధాకర్, భవన నిర్మాణ కార్మిక సంఘం మండల కార్యదర్శి మంద మహేష్, అంగన్‌వాడీ కార్యకర్త ఆశ వర్కర్స్ సంక్షేమ సంఘం కార్యదర్శి వజ్రమ్మ, రైతు సంఘం మండల కార్యదర్శి చల్లా మాల్యాద్రి, రైతు సంఘం నాయకులు పెరికల మాల్యాద్రి పాల్గొన్నారు.

## రాపూరులో కార్మికుల మానవాహారం



రాపూరు, ఫిబ్రవరి12, ప్రభాతవార్త : కార్మికుల దేశవ్యాప్త సమ్మెలో భాగంగా రాపూరు పట్టణంలో గురువారం వివిధ రంగాలకు చెందిన కార్మికులు సిఐటియూ నాయకుల ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించి, బస్టాండ్ వద్ద మానవాహారం నిర్వహించారు. ఈ సందర్భంగా యూనియన్ నాయకులు మాట్లాడుతూ కార్మికులకు పనికితగ్గ వేతనం ఇవ్వాలని, అంగన్‌వాడీ, అశా వర్కర్‌లను ప్రభుత్వ ఉద్యోగులుగా పరిగణించాలని, వారికి పనికి తగ్గ వేతనం ఇవ్వాలని, మార్చిన ఉపాధి హామి పథకం పేదల ఉపాధిని నీరుగార్చే విధంగా వుందని ఆ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఎనిమిది గంటల పనివిదానం రద్దు చేసి 12 గంటల పని విధానం తీసుకోని వచ్చి కార్మికుల చేత వెట్టి చాకిరీ చేయిస్తున్న విధానాన్ని ఉపసంహరించుకోని ఎనిమిది గంటల పనివిదానాన్ని కోనసాగించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ నాయకుడు పంతగాని సాయి, ఆటో కార్మికులు, అంగన్‌వాడీ వర్కర్‌లు, ఆశాలు, మద్యాహ్న భోజన పథకం కార్మికులు, సిఐటియూ నాయకులు తదితరులున్నారు.

## దేశవ్యాప్త సమ్మెలో కార్మికులు ర్యాలీ




పొదలకూరు, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త : దేశవ్యాప్త సమ్మెలో భాగంగా పొదలకూరు మండలంలో స్థానిక గెట్ సెంటర్ నుండి బస్టాండ్ వంకు ఆటో కార్మికులు అంగన్వాడీలు ఆశాలు మిడ్ డే మీల్స్ కార్మికులతో ర్యాలీ నిర్వహిం చారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్య దర్శి అల్లాడి గోపాల్ మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి మూడవసారి అధికారంలోకి వచ్చిన తర్వా త కార్మిక విధానాలను కార్మిక చట్టాలను తుం గలో తొక్కిందని ఆవేదన వ్యక్తం చేశారు. స్కీం వర్కర్స్‌కు కనీస వేతనాలు అమలు చేయడం లేదన్నారు. జాతీయ మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకాన్ని పేరు మార్చి జిరాంజీ పేరు తీసుకొచ్చి కేంద్రం నుంచి 60 శాతం రాష్ట్రం మిగతాది భరించే విధంగా జీవో తీసుకొచ్చిందన్నారు. ఇది ఉపాధి హామీ పథకాన్ని నిరుకార్చే విధంగా ఉందన్నారు. ఎనిమిది గంటల పని విధానం రద్దుచేసి 12 గంటల విధానాన్ని తీసుకొచ్చి కార్మికుల చేత వెట్టి చాకిరి చేయిస్తుందన్నారు. తక్షణం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలుస్పందించి కార్మికులకు న్యాయం చేయకపోతే భవిష్యత్తులో అనేక కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. ఏఐటిసి నాయకులు పెంచలయ్య, సిపిఎం మండల కార్యదర్శి మనోహర్, అంగనవాడిలు స్వర్ణలత, పుష్పవేణి, ఆశాలు లక్ష్మి, లత, ఖతిజ, సీత, హమాలీ వర్కర్స్ మనీ, వెంకటేశ్వర్లు, తిరుపాలు, ఆటో కార్మికులు వెంకటేశ్వర్లు నాగార్జున, అంకయ్య, ఏసుబాబు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల అభివృద్ధికి దోహదపడే పథకమే ఉపాధీహామి పథకం : వైఎస్ షర్మిలా




మనుబోలు ఫిబ్రవరి 12 ప్రభాతవార్త ఉపాధీహామ పరిరక్షణ యాత్రలో భాగంగా నెల్లూరు జిల్లా జాతీయ కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు నారపరెడ్డి కిరణ్‌కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో మనుబోలు మండలం అక్కంపేట గ్రామంలో గురువారం ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభలో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిలారెడ్డి పాల్గొన్నారు.ముందుగా ఆమె దివంగతనేత రాజశేఖర్‌రెడ్డి విగ్రహాన్ని ఆవిష్క రించారు. ఉపాధీ హామి పరిరక్షణ యాత్రలో భాగంగా ఉపాధీ కూలీలతో ముఖాముఖి మాట్లాడి ఇక్కడ పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆమె మాట్లాడుతు ఉపాధీ హామి పథకాన్ని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిర్వీర్యం చేస్తున్నాయని అన్నారు. ప్రస్తుత కూటమి మరియు వైసిపి ఎంపిలు బిజెపి బానిసలుగా మారేరారని విమర్శించారు. గ్రామాల అభివృద్ధికి దోహదపడే ఈపథకాన్ని కాంట్రాక్టర్లకు కూలీల ను సరఫరా చేసేలా మార్చేస్తున్నారన్నారు. ఆంధ్రరాష్ట్ర యువతకు అన్యాయం చేస్తున్నారని అన్నారు. ఇంజ నీరింగ్,పీజిలు, డిగ్రీలు చేసి ఎంతో మంది ఆటో డ్రైవర్లుగా టిప్పర్ డ్రైవర్లగా పనిచేస్తున్నారని అన్నారు. ఇది చాలా బాధాకరమన అన్నారు. ఇది చాలా బాధాకరమని అన్నారు. ఏ రాజకీయ నాయకుడు చిత్తశుద్దితో ప్రజలకోసం పనిచేయడం లేదని విమర్శించారు. రాజశేఖర్‌రెడ్డి బిడ్డగా కాంగ్రెస్‌పార్టీ ఆద్వర్యంలో ప్రజల పక్షాణ నిలబడాలని వచ్చారన్నారు. రాష్ట్రం లో చాలా సమస్యలు ఉంటాయని మీ అందరి సహకారంతో వాటిన్నింటి మీద పోరాడేందుకు మేము సిద్దం అన్నారు. ప్రజలు చైతన్య వంతులు కావాలని మంచి జరగాలి అంటే అది ఒక్క కాంగ్రెస్ పార్టీ ద్వారానే సాధ్యమౌతుందని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ అదికారంలోకి వస్తే వైఎస్ రాజశేకర్‌రెడ్డి పాలన తీసుకొస్తామని స్వర్ణయుగం చేస్తామని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో ఏఐసిసి కన్వీనర్ గణేష్‌కుమార్‌యాదవ్, వర్కింగ్ ప్రెసిడెంట్ మస్తాన్ వలి ,రాష్ట్ర ఉపాధ్యాక్షులు ఉడతా వెంకట్రావ్‌యాదవ్, నెల్లూజిల్లా ఇంచార్జి గోపాల్‌రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పంట శ్రీనివాసులురెడ్డి, సర్వేపల్లి ఇంచార్జి హరిబాబు, బాలగురువంబాబు, జిల్లా ప్రధాన కార్యదర్శి కొమ్మి సంజయ్‌కుమార్, లీగల్ సెల్ చైర్మన్ న్యాయవాది వి.సుధీర్ నెల్లూరు నగర అధ్యక్షులు షేక్ ఇర్ఫాన్, తలారి బాల సుధాకర్‌కిషోర్, బద్రి హానిప్ తదతర కాంగ్రెస్ పార్టీ అభిమానులు, నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన పెంచుకోవాలి



**కోవూరు,ఫిబ్రవరి 12 ప్రభాతవార్త :** పొదుపు మహిళలు పూర్తిస్థాయిలో ఆర్థిక అవగాహన పెంచుకునేలా ప్రత్యేక దృష్టి పెట్టాలని కెనరా బ్యాంక్ మేనేజర్ శ్రీనివాసరావు అన్నారు. కోవూరులోని సంఘమిత్ర కార్యాలయ సమావేశ మందిరంలో గురువారం వీవోఏలకు, పొదుపుమహిళలకు బ్యాంక్ లావాదేవీలు, తదితర అంశాలపై అవగాహన కల్పించారు. మాట్లాడుతూ ప్రతి పొదుపు మహిళ తమ ఫోన్‌కు వచ్చే మెసేజ్‌ల పట్ల అత్యంత జాగ్రత్తగా ఉండాలన్నారు. సైబర్ క్రైమ్ కేటుగాళ్లు మీకు లక్ష రూపాయలు రుణం మంజూరైంది మీ అకౌంట్ నెంబర్ చెబితే డబ్బులు వేస్తారని చెప్పే వారి మాటలు నమ్మి మెసేజ్‌లను క్లిక్ చేయవద్దన్నారు. అలా చేస్తే మీ ఖాతాలో నగదంతా వారు స్వాహా చేస్తారన్నారు. ఇటువంటి వారి పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. తమబ్యాంక్ అకౌంట్ నెంబర్‌గానీ, ఏటీఎం కార్డు నెంబర్ ఇతరులకు చెప్పరాదన్నారు. ప్రతి మహిళ రూపే కార్డు తప్పక తీసుకోవాలన్నారు. ఏపీఎం సుబ్బరాజు మాట్లాడుతూ ప్రతి మహిళ లక్షాధికారి కావాలన్నదే ప్రభుత్వ ఆశయమని, ఆదిశగా మహిళలు ముందుకు సాగాలన్నారు. కెనరా బ్యాంక్ మేనేజర్ తమ కార్యాలయానికి వచ్చి మహిళలకు అవగాహన కల్పించడం పట్ల ఆయనకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. వెలుగు సీసీ మురళి ఆర్థిక అక్షరాస్యత, బ్యాంక్ ద్వారా వచ్చే ఇతర అంశాలపై వారికి అవగాహన కల్పించారు.

## స్మశాన వాటికకు ప్రహరీ గోడ పనులు ఆపండి

### - ఈదురు గ్రామ ప్రజలు డిఆర్‌ఓకు వినతి



**నెల్లూరు కలెక్టరేట్, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త** జిల్లా కలెక్టర్ కార్యాలయంలో గురువారం టీపీ గూడూరు మండలంలో ఈదురు గ్రామ ప్రజలు తమ గ్రామ సమస్యపై స్థానిక ప్రజలు డిఆర్‌ఓ ఎన్ విజయ్ కుమార్‌కు వినతి పత్రం సమర్పించారు ఈదురు గ్రామంలో ముస్లిం స్మశాన వాటికకు ప్రహరీ గోడకడుతున్నారని దాని వెంటనే నిలిపివేయాలని స్థానిక ప్రజలు డిఆర్‌ఓకి విన్నపించుకున్నారు. ఆ ముస్లిం స్మశాన వాటికకు యధావిధిగా ఉంచాలని ప్రహరీ గోడ కడితే ప్రజలకు ఇబ్బంది అని ఆ స్థలానికి పక్కనే దేవాలయం ఉందని గోడ వల్ల తమకు రాక పోకలకు ఇబ్బంది అవుతుందని శాంతియుతంగా ఎవరికి ఇబ్బంది లేకుండా గోడ కట్టనీయకుండా ఆపాలని ఈదురు గ్రామ ప్రజలు సుమారు 50 మంది కలెక్టర్ కార్యాలయానికి వచ్చి డి ఆర్‌ఓకి వినతి పత్రం సమర్పించుకున్నారు.

## రూ. 5 కోట్ల మేర పనులు చేశారు.. రూ.7,100 రికవరీ పెట్టారు

### - కోవూరు డ్వామాలో ఇదీ సంగతి



**కోవూరు,ఫిబ్రవరి 12 ప్రభాతవార్త :** కోవూరు మండలంలో 2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి వివిధ శాఖలకు గానూ రూ. 5.32 కోట్ల మేర అభివృద్ధి పనులను చేపట్టారు. వీటికి సంబంధించి గురువారం ఎంపీడీవో కార్యాలయ ప్రాంగణంలో సామాజిక తనిఖీ ప్రచార వేదిక నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డ్వామా పీడీ గంగాభవాని, ఏపీడీ గాయత్రి, డీవీవో విజయశ్రీ, క్వాలిటీ కంట్రోల్ బృందం , ఇన్‌చార్జి ఎంపీడీవో శ్రీనివాసులు హాజరయ్యారు. అయితే ఈ సామాజిక తనిఖీ ప్రచార వేదికకు గ్రామ సర్పంచ్‌లుగానీ, వివిధ శాఖల అధికారులు గానీ ఎవరూ హాజరు కాకపోవడం గమనార్హం.రూ. 5.32 కోట్ల మేర పనులు చేపడితే కేవలం 7100 రూపాయలు మాత్రమే రికవరీ పెట్టడం గమనార్హం. గతంలో జరిగిన కార్యక్రమానికి గ్రామ సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, పంచాయతీ కార్యదర్శులు వివిధ శాఖల అధికారులు హాజరయ్యేవారు. కానీ గురువారం నిర్వహించిన ఈ కార్యక్రమానికి వీరెవరూ హాజరు కాకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది. దీనిపై జిల్లా ఉన్నతాధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందని గ్రామస్తులు భావిస్తున్నారు.

## పోలీస్ స్టేషన్ ఆవరణలో కోళ్ళ వ్యర్థాల వాహనాలు

### ..దుర్గంధంతో అల్లాడుతున్న ప్రజలు అధికారులు



**రాపూరు, ఫిబ్రవరి12, ప్రభాతవార్త :** మండల కేంద్రమైన రాపూరులోని పోలీస్ స్టేషన్ ఆవరణలో కోళ్ళ వ్యర్థాలను తోలగించే వాహనాలను వుంచడంతో ప్రతి నిత్యం ప్రభుత్య కార్యాలయాలకు వచ్చే ప్రజలు వాటి నుండి వచ్చే దుర్గంధంతో అల్లాడిపోతున్నారు.గత శనివారం అర్ధరాత్రి కోళ్ళ వ్యర్థాలను తోలగించే రెండు ఐషర్ లారీలను పోలీసులు పట్టుకోని కేసు నమోదు చేసి పోలీస్ స్టేషన్ ఆవరణలో వుంచారు.దీంతో ఈ ప్రాంగణంలో వున్న రెవెన్యూ కార్యాలయం, ఎంపీడీఓ కార్యాలయం, సంఘమిత్ర కార్యాలయం, ఉపాధి కార్యాలయం, సొసైటీ కార్యాలయాలకు ప్రతి నిత్యం వివిద పనులపై వివిద గ్రామాల నుండి వచ్చే ప్రజలు, కార్యలయాలకు విధులకు వచ్చే ఉద్యోగులు ఈ లారీలనుండి వచ్చే దుర్గంధం తట్టుకోలేక ముక్కులు మూ సుకోని పనులు నిర్వహించుకోవాల్సిన పరిస్థితి వచ్చింది. దీంతో పాటు ఈ లారీల నుండి వచ్చే దుర్గంధం బయట రోడ్డు మీదకు కూడా వస్తుండటంతో రోడ్డుపై వెల్తున్న వాహనదారులు,పాదాచారులు దుర్గంధం దెబ్బకు ముక్కులు మూసుకోని వుంటున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ప్రభుత్వ కార్యాలయాల ఆవరణలో దుర్గంధం వెదజల్లే లారీలను ఇక్కడి నుండి వెంటనే తోలగించడంతో పాటు భవిష్యత్తులో ఇటువంటి వాహనాలను నిలుపుదల చేయకుండా వేరేచోట దూరంగా నిలుపుదల చేయాలని మండలంలోని ప్రజలు కోరుతున్నారు.

## కార్మిక హక్కులను హరించే నాలుగు లేబర్ కోడ్స్‌ను రద్దు చేయాలి



**సైదాపురం, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త** కార్మిక హక్కులను హరించే నాలుగు లేబర్ కోడ్‌లు, రైతులకు ద్రోహం చేసే మూడు నల్లచట్టాలను రద్దు చేయాలని అఖిల భారత రైతు కూలి సంఘం జిల్లా అధ్యక్షులు డీపీ పోలయ్య డిమాండ్ చేశారు. దేశ వ్యాప్తంగా కేంద్ర కార్మిక సంఘాలు, రైతు సంఘాల పిలుపులో భాగంగా గురువారం సైదా పురంలోని జిల్లా ఐఎఫ్‌టీయు, ఏఐకేఎంఎస్ ఆధ్వర్యంలో మండల కేంద్రమైన సైదాపురంలో రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా పోలయ్య మాట్లాడుతూ దేశంలో దొంగలు పడ్డారని, కార్మికుల రక్తాన్ని కర్షకుల చెమట చుక్కలను ఉద్యోగస్తుల పని గంటలను దోపిడి చేస్తున్నారని తెలిపారు. లేబర్ కోడ్, వ్యవసాయ రంగంకు ద్రోహం చేసే నల్ల చట్టాలను రద్దు చేయాలని, సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం కార్మికుల కనీస వేతనం రూ.26వేలు ప్రభుత్వాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్‌టీయు జిల్లా నాయకులు చెంగలరావు, ప్రగతిశీల మహిళా సంఘం జిల్లా కన్వీనర్ మమత, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లాఅధ్యక్ష, కార్యదర్శులు నవకోటి, అనిల్, వెంకటరమణయ్య, అన్నా జయ, రత్నయ్య తదితరులు పాల్గొన్నారు.

## బహిరంగ సభలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులుగా సంతకం చేసి

## బాధ్యతలు స్వీకరించిన నారపరెడ్డి



**మనుబోలు ఫిబ్రవరి 12 ప్రభాతవార్త** మనుబోలు మండలం అక్కంపేట గ్రామంలో గురువారం జరిగిన ఉపాధీ హామి పరిరక్షణ బహిరంగసభలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కమీటి అధ్యక్షురాలు వైఎస్ షర్మిలరెడ్డి సమక్షంలో నెల్లూరు జిల్లా కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షుడిగా సంతకం చేసి నారపరెడ్డి కిరణ్‌రెడ్డి బాధ్యతలు స్వీకరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు 5 ఏళ్ళ పాలనలో పేదలు రైతుల గురించి ఆలోచించిన వ్యక్తి ఒక్క రాజశేఖర్‌రెడ్డి మాత్రమేనని రైతుల ఆశాజ్యోతి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి అని ఆయన బిడ్డ చేతులు మీదుగా నా గ్రామంలో ఆయన విగ్రహాన్ని ఆవిష్కరించడం ఆనందంగా ఉందన్నారు. ఆయన ఆశయాలను నెరవేరుస్తామని ఆయన అన్నారు. రాజకీయంగా ఏమి చేయలేక బురద చల్లే ప్రయత్నాలు చేస్తున్నారని నేను తమ్ముడిలాగా షర్మిలారెడ్డికి ఎల్లవేళలా అండగా ఉంటానని ఈ తమ్ముడి చేయి ఎప్పుడు విడవరాదని సభాముఖంగా తెలియజేశారు. నా ఊపిరి ఉన్నంత వరకు కాంగ్రెస్‌పార్టీలో ఉంటానని ఆయన స్పష్టం చేశారు.

## రాష్ట్ర స్థాయి ఆర్చరీలో విశ్వసాయి విద్యార్థి ప్రతిభ ద్వితీయ స్థానం కైవసం




**నెల్లూరు ఫిబ్రవరి 12 ప్రభాతవార్త విద్య** రాష్ట్రస్థాయి ఆర్చరీ చాంపియన్ షిప్ 2026 పోటీల్లో నగరంలోని స్థానిక స్టోన్ హౌస్‌పేట లోనివిశ్వసాయి జూనియర్ కళాశాలలో చదువు తున్న జి .దీపక్ కృష్ణ ద్వితీయస్థానాన్ని కైవశం చేసుకుని సత్తా చాటారు. ఈ సందర్భగా స్థానిక కళాశాలలో విద్యార్థికి అభినందన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భగా విశ్వసాయి విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ యెన్ . సత్యానారాయణ మాట్ల దుతూ తమ విద్యార్థి రాష్ట్ర స్థాయిలో అర్చరి పోటిల్లో ద్వితీయ స్థానంసాధించడం సంతొషంగా ఉందని , రానున్న రోజుల్లో ఆయన మరన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు . అనంతరం విద్యార్థికి పుష్పగుచ్చాలు అందించి సత్కరించారు . వైస్ చైర్మన్ క్రిష్ణమోహన్ , సిబ్బంది తదితరులు పాల్గొన్నారు .

## త్వరలోనే ఎన్‌బికెఆర్ ఉద్యోగులకు పూర్తిస్థాయి జీతం అందజేస్తాం

### - కరస్పాండెంట్ నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి




**కోట, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త** కోట మండలం విద్యానగర్‌లోని ఎన్‌బికెఆర్ ఇంజినీరింగ్ కళాశాల ఉపాధ్యాయులకు త్వరలోనే పూర్తి జీతం అందజేస్తామని కరస్పాండెంట్ నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. యాజమాన్యం సకాలంలో జీతాలు ఇవ్వలేదని ఉపాధ్యాయులు స్వచ్ఛంధంగా కళాశాల నుంచి గాంధీబొమ్మ సెంటర్ వరకు వెళ్లారన్నారు. ఇందులో యాజమాన్యం ప్రోత్సాహం, ప్రోద్బలం లేదన్నారు. ప్రభుత్వం సకాలంలో ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు ఇవ్వకపోవడంతో కళాశాల సిబ్బందికి మేనేజిమెంట్ పాక్షికంగా జీతాలు ఇస్తూ వస్తున్నట్లు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ప్రైవేటు ఇంజినీరింగ్ కళాశాలల మేనేజ్‌మెంట్ అసోసియేషన్‌లో తాను సభ్యుడైనందున ప్రభుత్వంతో నిరంతరం రీయింబర్స్‌మెంట్ విడుదల కోసం పోరాడుతున్నానని తెలిపారు. ఏపీఇసిఎన్‌ఏ పోరాటం వలన ప్రభుత్వం గత రెండురోజుల క్రితం 1200 కోట్లు బకాయిలను విడుదల చేసిందని చెప్పారు. ఇంకా ఆ నిధులు కళాశాలకు జమ కాలేదన్నారు. ప్రభుత్వం నుంచి తమ కళాశాలకు సుమారు 20 కోట్లు బకాయిలు రావలసి ఉందన్నారు. అయినా తాను ఉపాధ్యాయులు ఇబ్బందులు పడకూడదన్న ఉద్దేశంతో జీతాలను పాక్షికంగా ఇస్తూ వస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వం రీయింబర్స్‌మెంట్ బకాయిలు విడుదల చేయకపోవడంతో ఈ సమస్య వచ్చిందన్నారు. త్వరలోనే ప్రభుత్వం బకాయిలు పూర్తిస్థాయిలో విడుదల చేస్తుందని, ఆ నిధులు విడుదల కాగానే సిబ్బందికి పూర్తి జీతాలిస్తామని తెలిపారు.

## పిసిసి అధ్యక్షురాలి పర్యటన విజయవంతంపై హర్షం



**కోట, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త** పిసిసి అధ్యక్షురాలు వైఎస్ షర్మిలారెడ్డి నెల్లూరు జిల్లా పర్యటన విజయవంతమైందని పిసిసి సభ్యులు బాలసుధాకర్ హర్షం వ్యక్తం చేశారు. ఆయన 'ప్రభాతవార్త'తో మాట్లాడుతూ గురువారం మనుబోలు మండలం అక్కంపేటకు విచ్చేసిన షర్మిలారెడ్డికి తాను 40 ఏళ్లుగా కాంగ్రెస్ పార్టీకి అందిస్తున్న సేవలను, ఆ పై వైఎస్ రాజశేఖర్‌రెడ్డితో ఉన్న రాజకీయ సాన్నిహిత్యం గురించి వివరించినట్లు తెలిపారు.ఈక్రమంలో ఇక్కడ ఏర్పాటుచేసిన సభకు వేలాదిమంది కార్యకర్తలు,నాయకులుతరలిరావడంతో పేరుపేరునా ఆయన ధన్యవాదాలు తెలిపారు.

## సిఎంఏ ఫలితాల్లో జెనెక్స్ విద్యార్థుల విజయకేతనం



**నెల్లూరు, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త-విద్య** ఇనిస్టి ట్యూట్ ఆఫ్ కాస్ట్ అకౌంటెంట్స్ ఆఫ్ ఇండియా వి డుదల చేసిన సిఎంఏ ఫలితాల్లో నగరంలోని స్థా నిక పార్థసారధి నగర్‌లోని జెనెక్స్ విజన్ అకా డమీ విద్యార్థులు అత్యంత ప్రతిభ కనపరిచి విజయకేతనం ఎగురవేశారు. వై.ప్రవీణ్‌కుమార్‌రెడ్డి 559 మార్కులతో జాతీయస్థాయిలో 7వ ర్యాంకు కైవశం చేసుకున్నాడు. అలాగే ఎస్.అమూల్య545 మా ర్కులతో 13వ ర్యాంకు, కే.అజయ్‌కుమార్544 మార్కులతో 14 వ ర్యాంకు, కే.చందన 543 మార్కులతో 15వ ర్యాంకు,బి.శ్వేత 541 మార్కులతో 17వర్యాంకు, బి.సాయికృష్ణారెడ్డి 537 మార్కులతో 21వ ర్యాంకు, ఈ.నవ్యశ్రీ 534 మార్కులతో 22 వ ర్యాంకు, కే.నవీన్ 526 మార్కులతో 27వ ర్యాంకు, ఎస్‌కే. సమీర 525 మార్కులతో 28వ ర్యాంకు, బి.దివ్యప్రియ 510 మార్కులతో 41వ ర్యాంకు,సాధించారు. స్థానిక కళాశాలలో ర్యాంకులు సాధించిన విద్యార్థులకు అభినందన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. విద్యాసంస్థల డైరెక్టర్స్ ఎస్.వెంగళరెడ్డి, పి.కొండలరావులు మాట్లాడుతు రెండు గ్రూపుల్లో తమ విద్యార్థులు 71మంది ఉతీర్ణత సాధించం గర్వకారణమన్నారు. అలాగే సిఎంఏ ఇంటర్ ఫలితాల్లో బి.రామ్ ప్రసాద్ 17వ ర్యాంకు, సిహెచ్ .రోహిత 18వ ర్యాంకు, వి.అజయ్ నిహార్ 26వ ర్యాంకు, యూ.గో వర్ధన్30వ ర్యాంకు, టిసి.లక్ష్మీ అలేఖ్య37వ ర్యాంకు, భరత్ కుమార్ 38వ ర్యాంకు, వై.లాస్య ప్రియ 42వ ర్యాంకు, జే.హరీస్ 43వ ర్యాంకు సాధించటంతోపాటూ ఇంటర్ రెండు గ్రూపుల్లో 152 మంది ఉతర్ణీత సా ధించటం జరిగిందన్నారు. రెండు వారాల్లో ఐసిఎంఏఐ ప్రాంగణ ఎంపికలను నిర్వహించనుందని తెలిపారు. ఇంతటి విజయాలు అదించేందుకు కృషిచేసిన అధ్యాపకులు, విద్యార్థులకు వారు శుభాకాంక్షలు తెలిపారు. విద్యాసంస్థల ప్రిన్సిపాల్, అధ్యాపకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బ్రహ్మేశ్వరాలయంలో ప్రారంభమైన శివరాత్రి బ్రహ్మోత్సవాలు



**నెల్లూరు, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త-విద్య** నగరంలోని స్థానిక హరినాధపురంలోని బలరాం నగర్‌లో గతల శ్రీ వరసిద్ధి వినాయక సుబ్రహ్మణ్యేశ్వర పార్వతీ సమేత శ్రీ బ్రహ్మేశ్వరాలయంలో శివరాత్రి పర్వదినాన్ని పుర స్కరించుకుని బుధవారం బ్రహ్మోత్సవాలు ఘనంగా ప్రారంభమైయ్యాయి. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిధిగా నారాయణ విద్యాసంస్థల జిఎం వేమిరెడ్డి విజయభాస్కర్‌రెడ్డి పాల్గొని స్వామి వారికి ప్రత్యేక పూజలు గావించారు. అనంతరం బ్రహ్మోత్సవాలకు సంబందించిన గోడ ప్రత్తులను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా విబిఆర్ మాట్లాడుతు స్థానికులు, ఆలయ పాలకమండలి, కార్పోరేటర్ల సాయంతో 2018లోఈ అలయాన్ని నిర్మించటం జరిగిందన్నారు. ఆలయంలో నిత్య కైంకర్యా లతోపాటూ ప్రతిఏటా మహాశివరాత్రిని పురస్కరించుకుని బ్రహ్మోత్సవాలు అత్యంత వైభవంగా నిర్వ హిం చటం జరుగుతుందన్నారు. ఈ ఏడాది సప్తమ వార్షికోత్సవం సందర్భంగా గురువారం గోపూజ, మహాగణపతి పూజ, పుణ్యాహావచనం, అఖండ స్థాపన ,అంకురార్పణ, వాస్తు హోమం చేపట్టామన్నారు. సాయంత్రం స్వామి వారి సింహహన ఊరేగింపు ఉటుందని పేర్కొన్నారు. 13న కలిశ స్థాపన, గణపతి నవగ్రహ నాగ దేవత హోమాలు, 14న పవిత్రోత్సవాలు, దేవతాభిషేకం చేస్తామని, 15న ఆదివారం ప్రాతకాల విశేష అబి.షేకాలు, దివ్యదర్శనం, లింగోద్బావకాల అభిషేకాలు, 16నబిల్వార్చన,అన్న ప్రసాద వితరనను చేపట్ట నున్నామని అందరూ పాల్గొని విజయవంతం చేయ్యాలని ఆయన కోరారు. పాలక మండలి సభ్యులు, అర్చక స్వాములు, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామస్థాయిలో క్రీడాకారులు వెలికితీసేందుకు శాప్ లీగ్ పోటీలు

### -17న స్టేడియంలో జిల్లాస్థాయి చెస్ పోటీల నిర్వహణ



**నెల్లూరు, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త-విద్య** రాష్ట్రంలోని మారుమూల ప్రాంతాల్లో ఉన్న క్రీడా కారుల్లోని ప్రతిభ ను వెలికి తీసేందుకు రాష్ట్ర ప్రభుత్వం శాప్ ఆధ్వర్యం లో 31వ క్రీడాంశాల్లో శాప్‌లీగ్-2026 పో టీలను నిర్వహించటం జరుగుతుందని జిల్లా క్రీడాధికారి ఎం. పాండురంగారావు తెలిపారు. గురువారం నగరంలోని స్థానిక ఏసీసుబ్బారెడ్డి క్రీడాప్రాంగణంలోని ఆయన కా ర్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు క్రీడాకారులకు ఉ జ్వల భవిష్యత్ ఉందన్నారు. ఈ శాప్‌లీగ్ పోటీల్లో బాగంగా ఈనెల 17న ఏసీస్టేడియంలో జిల్లాస్థాయి చెస్ పోటీలతోపాటూ అండర్-13, అండర్-15, అండర్-17,అండర్-19 విభాగాల్లో బాలికలకు ఎంపికలను సైతం నిర్వహించనున్నామన్నారు. ఈ పోటీల్లో పాల్గొన దలచిన ఆశక్తి గల క్రీడాకారులు వెబ్‌సైట్ ద్వారా గానీ లేదా క్రీడాయాప్ లో గానీ వారి వారి పేర్లను నమోదు చేసుకోవాలని, అలాగే తప్పని సరిగా నెల్లూరు జిల్లాకు చెందిన వారై ఉండాలన్నారు. ఎంపికలకు హాజరుఅయ్యేవారు ఒరిజినల్ డాకుమెంట్స్‌లో హాజరు కా వాలసిన, ఎంపికల్లో ఎంపికైన వారికి రాష్ట్రస్థాయి పోటీలు ఈనెల 21,22 తేదీల్లో తిరుపతిలో జరుగను న్నాయన్నారు. మరిన్ని వివరాలకు 888 6228444, 9581372472 నెంబర్‌కు కాల్ చేయ్యాలని ఆయన కోరారు. ఈకార్యక్రమంలో క్రీడాప్రాధికార సంస్థ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మార్కెట్‌లోకి విడుదలైన మహీంద్రా యూడిఓ ఎలక్ట్రిక్ త్రీవీలర్ ఆటో



**నెల్లూరు, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త-విద్య** మహీంద్రా అండ్ మహీంద్రా కంపెనీ నూతన ఉత్పాదన యూడీఓ ఎలక్ట్రిక్ త్రీ వీలర్ ఆటోను నగర మార్కుట్‌లోకి ఘనంగా విడుదల చేశారు. నగరంలోని స్థానిక అయ్య ప్ప గుడి సెంటర్‌లోని మహీంద్రా డీలర్స్ బాలాజీ ఎజన్సీస్ అండ్ ఇండస్ట్రీస్ లో జరిగిన ఈ ఆవిష్కరణ వేడుకల్లో ముఖ్యఅతిధులుగా నెల్లూరు రూరల్ తహసీల్దార్ కృష్ణ ప్రసాద్, డిప్యూటీ తహసీల్దార్ నాసర్‌లు పాల్గొని ఆవిష్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతు దేశీయ సంస్థ అయిన మహీంద్రా ఇటీవల కాలంలో ప్రజలను విశేషంగా ఆకట్టునే ఉత్పాదలను విడుదల చేసి విజయం సాధించిందన్నారు. గత ఉత్పాదనల లాగానే ఈ యూడిఓ ఎలక్ట్రిక్ వాహనం కూడా విజయం సాధించాలని కోరారు. షోరూం మేనేజింగ్ పాట్నర్ అనుమకొండ నరేంద్రనాద్ మాట్లాడుతు ఈ నూతన ఎలక్ట్రిక్ వాహనం ప్రారంభ ధర రూ.358999 నుండి 384299 వరకు ఉంటుందన్నారు. వివిధ మెడల్స్‌లో ఈ ఆటో అందుబాటులో ఉంటుదన్నారు. నూతన ఉత్పాదనలతోపాటూ సర్వీస్‌లో కూడా తమ బాలాజీ ఏజన్సీస్ అగ్రగామిగా ఉందని గర్తుచేశారు.వినియోగదారులు తమను ఆదరించాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పలు సమస్యల పై బిజేపి ఎమ్మెల్సీ సోము వీర్రాజుకు వినతి



**ముత్తుకూరు, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త** పర్మినెంట్ ఉద్యోగాల, పలు సమస్యల పై బిజెపి ఎమ్మెల్సీ సోము వీర్రాజుని గురువారం బిజెపి జిల్లా అధ్యక్షులు సీపారెడ్డి వంశీధర్ రెడ్డి, నేలటూరు గ్రామస్తులు కలిసి వినతి పత్రం అందజేసారు .మాట్లాడుతూ ఎస్డిఎస్టిపిఎస్ ప్లాంట్ కొరకు భూ ములు, ఇల్లు కోల్పోయిన నిర్వాసితులు పర్మినెంట్ ఉద్యోగం ఇవ్వాలని కోరారు. ఈ సమస్యను అసెంబ్లీ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించే విధంగా చేయాలని కోరారు. దీంతో ఎమ్మెల్సీ సోము వీర్రాజు స్పందించి భూములు ఇచ్చిన నిర్వాసితులను పర్మినెంట్ చేయకుండా కడప నుంచి వచ్చినటువంటి వారిని ఏ విధంగా చీకటి జీవో ఇచ్చి పర్మినెంట్ చేస్తారన్నారు. ఈ విషయాన్ని అసెంబ్లీ క్వశ్చన్ అవర్‌లో స్పీకర్ దృష్టికి తీసుకెళ్లి మీ సమస్యను పరిష్కరిస్తామని చెప్పారు.

## బిజెపి ఓబిసి మోర్చ రాష్ట్రనేత గంజం పెంచల ప్రసాద్‌కి ఆత్మీయసన్మానం




**బుచ్చి ఫిబ్రవరి 12 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెం మండల బిజెపి కార్యాలయంలో రూరల్ మండల అద్యక్షులు సిద్దన మనోహర్‌రెడ్డి బిజెపి నాయకుల ఆద్వ ర్యంలో బిజెపి ఓబిసి మోర్చ తిరుపతి జిల్లా ఇన్ చార్జిగా నియమించబడిన గంజం పెంచల ప్రసాద్‌నుశాలువాలు కప్పి పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతు గంజం పెంచల ప్రసాద్‌రెడ్డి రెండు దశాబ్దాలుగా మండలంలో పార్టీకి చేసిన సేవలను వారు కొనియాడారు. అనంతరం పెంచల ప్రసాద్ మాట్లాడుతు రెండు దశాబ్దాల నుండి ఈ మండలంలో గ్రామగ్రామన ఉన్నటువంటి బిజెపి నాయకులు,కార్యకర్తలు సహాయ సహకారంతోనే నేను ఈరోజు ఓబిసి మోర్చ రాష్ట్ర పదాధికారిగా నియామకం ఇవ్వడం జరిగిందని అన్నారు. ప్రపంచంలో ఎక్కడ లేనంత యువత భారతదేశంలో ఉండడం మన అదృష్టమని అన్నారు. భారతదేశ ప్రధాని మాన్యశ్రీ నరేంద్రమోడీ సారధ్యంలో యువత అందరు సంఘటితమై దేశసాంస్కృతిక పూర్వ వైభవాన్ని తీసుకురావడంలో సమిధులుగా మారాలని కాంక్షించారు. అదే విధంగా నాకు ఈరోజు ఈబాధ్యత ఇవ్వడంలో సహకరించిన బిజెపి రాష్ట్ర అద్యక్షులు పివిఎన్ మాదవకి, ఓబిసి మోర్చ రాష్ట్ర అద్యక్షులు రొంగల,గోపి శ్రీనివాస్‌కి,బిజెపి నెల్లూరు జిల్లా అద్యక్షులు శీపారెడ్డి,వంశీదర్‌రెడ్డికి,జాతీయ రాష్ట్ర జిల్లా మండల నేతలకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఈకార్యక్రమంలో బిజెపి పూర్వ మండల అద్యక్షులు గండి రఘురామయ్య, బుచ్చి 16 వవార్డు కౌన్సిలర్ బిట్రగుంట ప్రమీలమ్మ, రేబాల నీటి సంఘం అద్యక్షులు నెల్లూరు రమణారెడ్డి, మండల ప్రధాన కార్యదర్శులు పెజ్జాయి కృష్ణారెడ్డి, అల్లం మస్తానయ్య, మండల ఉపాధ్యాక్షులు మోడెం నిరంజన్‌రెడ్డి, పైడాల వెంకటేశ్వర్‌రెడ్డి,మైనార్టీ మోర్చ మాజీ జిల్లా అద్యక్షులు షేక్.ఖాదర్‌బాషా, ఉపాధ్యాక్షులు షేక్.ఖాసిం,జిల్లా ఓబిసి మోర్చ నాయకులు మహిమలూరు,సతీష్,ఓబిసి మోర్చ జిల్లా కార్యవర్గ సభ్యులు గెండి పెంచలయ్య, బిజెపి సీనియర్ నాయకులు మాటేటి రత్న ప్రసాద్, నీలం వెంకటేశ్వర్లు, పర్వతరెడ్డి తిరుపాల్‌రెడ్డి, గునుపాటి వెంకటేశ్వర్‌రెడ్డి, కోనేరు శ్రీనివాసులు, శంశవరం ప్రసాద్, ప్రభాకర్, వవ్వేటి శేఖర్ ,గంజం సునీల్, మర్రిపూడి హజరత్,నక్కా అటీల్‌కుమార్, నక్కా కిషోర్, కుమార్,నెల్లూరు దయాకర్, గోపిబక్కా రమణయ్య,బక్కా విజయ్ బిజెపినాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## డాన్స్ అనేది గొప్ప కళ : అమరావతి కృష్ణారెడ్డి



**బుచ్చి ఫిబ్రవరి 12 ప్రభాతవార్త** పట్టణంలోని స్థానిక జిఎస్‌ప్లాజాలో మధుడాన్స్ ఇన్స్యూస్ట్యూట్‌ను అమరావతి కృష్ణారెడ్డి,ఆంధ్రప్రదేస్ మిస్ ఆంధ్ర హర్షారెడ్డి, పట్టణ టిడిపి అద్యక్షులు గుత్తా శ్రీనివాసులు, సిఐ శ్రీనివాసులురెడ్డి, ప్ర ముఖవ్యాపారవేత్త పైడా రవీంద్రబా బు,ప్రారంభించారు. ఈ సందర్భంగా అమరావతి కృష్ణారెడ్డి మాట్లాడుతు బుచ్చిరెడ్డిపాళెం 15 సంవత్సరాల క్రితంప్రస్తుతం చూస్తు ఎంతో తేడా ఉందని అన్నారు. నెల్లూరు టౌన్‌తో పోటిపడుతుందని అన్నారు. బుచ్చిరెడ్డిపాళెంలోకళాకారులను ప్రోత్సహిస్తు మామిత్రుడు మధు డాన్స్ ఇనిస్ట్యూట్ ప్రారంబించడం చాలా సంతోషంగా ఉందని అన్నారు.15 సంవత్సరాలుగా డాన్స్‌నే వృత్తిగా చేసుకోని ఎన్నో అవకాశాలు వచ్చినా వెళ్ళకుండా తన సొంత గ్రామమైన బుచ్చిలో డాన్స్ ఇన్స్యూస్ట్యూట్‌ను ప్రారంభించడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. బుచ్చిరెడ్డిపాలెం కళాకారులకు పుట్టినిల్లు అని ప్రశంసించారు. అనంతరం మిస్ ఆంధ్ర హర్షరెడ్డి మాట్లాడుతు డాన్స్ అనేది శారీరక పిట్‌నెస్‌కే కాకుండా మానిసిక దృక్పదానికి కూడా ఉపయోగపడుతుందని చెప్పారు.అనంతరం టిడిపి టౌన్ అద్యక్షులు గుత్తా శ్రీనివాసులు మాట్లాడుతు బుచ్చిరెడ్డిపాళెంలో ఇలాంటి ఇనుస్ట్యూట్ పెట్టడం చాలా ఆనందంగా ఉందని అన్నారు. చిన్న పిల్లల దగ్గర నుండి పెద్దవారి వరకు మధు ఇన్‌స్ట్యూట్‌లో చేరాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా అతిధులందరికి శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. హరిబాబు, నాగేశ్వరరావు, ప్రశాంతిరెడ్డి, రమణయ్య,రవి,రఘు,కళాకారులు పాల్గోన్నారు.

## నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలి

### - ప్రభుత్వ రంగ సంస్థలు ప్రైవేటీకరణ ఆపాలి - ధ్వజమెత్తిన కార్మిక వర్గం




**గూడూరు, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త** బి.జె.పి ప్రభుత్వం మూడవసారి అధికారంలోకి వచ్చిన తర్వాత చాలా దూకుడుగా వ్యవహరిస్తూ 2025 నవంబర్ 21న లేబర్ కోడ్‌లను అమలు నోటిఫికేషన్లు జారీ చేసిందని, 2026 ఏప్రిల్ నుండి అమలకు సిద్ధమవు తున్నాయని వేతనాలు కోడ్ లు అమలుకు వస్తే కార్మికులు ప్రమాదంగా మారుతాయని వెంటనే నాలుగు లేబర్ కోడ్ లను రద్దుచేసి పాత చట్టాలను కొనసాగించాలని, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎన్.సతీష్ కుమార్ డిమాండ్ చేశారు. సి.పి.ఐ కార్యదర్శి జి. శశికుమార్ మాట్లాడుతూ పేద ప్రజలకు ఉపయోగపడుతున్న వివిధ రకాల ప్రభుత్వ స్కీములకు సరిపడా బడ్జెట్‌లో కేటాయించలేదని, కార్మికులకు రిటైర్మెంట్ బెనిఫిట్స్, పెన్షన్ సౌకర్యాలు,చనిపోతే కారుణ్య నియామకాలు, ఆరోగ్య భీమా, సమాన పనికి సమాన వేతనం మన రాష్ట్రంలో జరగడంలేదని, ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసిస్తూ గురువారం రోజు దేశవ్యాప్తంగా జరుగుతున్న జాతీయ సార్వత్రిక సమ్మెలో భాగంగా నెల్లూరు జిల్లా గూడూరు డివిజన్ పరిధిలోని కోట, చిల్లకూరు, గూడూరు పట్టణం, గూడూరు రూరల్, చెన్నూరు, రెట్టపల్లి, కార్మిక సంఘాలు, ఆశ, అంగన్వాడి, మున్సిపల్, మిడ్ డేమిల్స్, ఆటో, ముఠా వర్కర్స్, ప్రజా సంఘాలు, కేంద్ర కేంద్రకార్మిక సంఘ నాయకులు సంఘాలు స్వతంత్ర ఫెడరేషన్లు నాయకులు,కార్మికులతో సి.ఐ.టి.యు కార్యాలయం నుండి ప్రదర్శన ర్యాలీగా, వెయ్యి మందికి పైగా సిఐటియు, ఏ.ఐటీయుసి వివిధ సంఘాలు బాధ్యులు తమ బ్యానర్లు చేత పట్టుకొని, కార్మికులను బానిసలుగా చేసే నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలి, ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ ఆపాలి, కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలి, కొత్త ఉపాధి చట్టం జి. రాం.జీ.రద్దు చేయాలి, పాత చట్టాన్ని కొనసాగించాలి, విద్యుత్ సవరన బిల్లును రద్దు చేయాలి, అంటూ కార్మికులు ముక్త కంఠంతో వినాదాలు చేస్తూ ర్యాలీగా బయలుదేరి వాటర్ ట్యాంక్,వివేకానంద రోడ్డు, మీదుగా ముత్యాల పేట, టవర్ క్లాక్ సెంటర్లో మానవహారం చేపట్టడం జరిగింది. అనంతరం ర్యాలీ ప్రదర్శనగా రైతు మార్కెట్ మీదగా రాజావీధి, గాంధీ బొమ్మ, సంఘం థియేటర్, హాస్పిటల్ రోడ్, మీదుగా టవర్ క్లాక్ సెంటర్‌కు చేరుకొనిడంతో గూడూరు పట్టణం దదరిల్లింది. ఈ కార్యక్రమంలో సి.ఐ.టి.యు సీనియర్ నాయకులు టి. వెంకటరామిరెడ్డి,గూడూరు పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు బి.వి.రమణయ్య, పామంజి మణి,మున్సిపల్ జిల్లా కమిటి సభ్యులు ఆర్.సునీల్ సంఘం నాయకులు ధారా. కోటేశ్వరరావు, పుట్టా శంకరయ్య, ఎస్.డి.రఫీ గండికోట, ఎస్.కె.జిలాని, మధు,ఆర్.శ్రీనివాసులు,గుర్రం రమణయ్య, వీఆర్ఏ సంఘ నాయకులు, ఏ.ఐ.టి.యు.సి. కార్యదర్శి కె.నారాయణ, గోపి, రాఘవులు, యాకోబు, సి.పి.ఎం పట్టణ ప్రాంతీయ కార్యదర్శి జోగి శివకుమార్, సి.పి.ఐ నాయకులు సునీల్, జమాల్,గోపాలయ్య,మీరా, కె.వి పి.ఎస్ నాయకులు ఎంబేటి చంద్రయ్య,సిఐటియు అంగన్వాడి అధ్యక్ష, కార్యదర్శులు ఏ. ఇంద్రావతి, బి.ఎస్.ప్రభావతి, ఆశా వర్కర్స్ జిల్లా కమిటీ సభ్యులు కె.ఉష, కె.జానకి గూడూరు అధ్యక్ష,కార్యదర్శులు పి.చెంగాలమ్మ, లక్ష్మి, ఏ.పీ.ఎస్.ఆర్టీసీ ఎస్.డబ్ల్యు.ఎఫ్ నాయకులు డి.శ్రీధర్,పి. రమణయ్య,ఏ.పి.యన్.జి.జి. నాయకులు ఎస్.వి. శ్రావణ్ కుమార్,ఓ.తనూజ్ కుమార్, ఏ.పీ.టీ.ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.చిరంజీవి ఐ.ఫ్.టి.యు.జిల్లా నాయకులు ఎం.సునీల్,ఎల్.ఐ.సి.ఎం శివకుమార్, ఎస్.కె.భాష, ఎస్.కె. యాకూబ్, సిఐటియు గూడూరు ఆటో కార్మిక సంఘం నాయకులు వి.భాస్కర్ రెడ్డి, వి.కోటయ్య, బి.రమేష్, ఎస్.కె.మహబూబ్ బాషా, భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

## జనసేన ఆధ్వర్యంలో అంగప్రదక్షణ

### - పొర్లు దండాలు శాంతియుత నిరసన కార్యక్రమం



**నెల్లూరు, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త-విద్య** ఏపీ టిడ్కో ఛైర్మన్ వేములపాటి అజయ్ కుమార్ ,జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ్ తాళ్లూరి సూచనల మేరకు, సనాతన ధర్మానికి ప్రతీకగా భావించే పవిత్రమైన తిరుమల లడ్డు ప్రసాదం కల్తీకి నిరసనగా, 14వ తేదీ శనివారం తమపార్టీ అద్వర్యంలో తాను నెల్లూరులో అంగప్రదక్షణ – పొర్లు దండాలు పేరుతో భారీ స్థాయిలో శాంతియుత కార్యక్ర మాన్ని నిర్వహిస్తున్నానని జనసేన పార్టీ కోర్ కమిటి సభ్యులు నునే మల్లికార్జున యాదవ్ పేర్కొన్నారు. గురువారం ఆయన ప్రభాతవార్తతో మట్లాడారు . కోట్లాది మంది భక్తుల సెంటిమెంట్‌తో ముడిపడి ఉన్న పవిత్ర లడ్డు ప్రసాదం విషయంలో జరిగిన అపచారం అత్యంత దారుణమన్నారు. సనాతన ధర్మాన్ని, భక్తుల భావోద్వేగాలను కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని, అందుకే భక్తి మార్గంలో శాంతియుతంగా ఈ నిరసన కార్యక్రమాన్ని చేపడుతున్నామని స్పష్టం చెసారు. ఈ శనివారం ఉదయం 7:30 గంటలకు శ్రీ రాజరాజేశ్వరి దేవస్థానం నుండి తన పొర్లుదండాల నిరసన ప్రారంభమవుతుందని, పెద్ద ఆసుపత్రి మీదుగా, మాగుంట సుబ్బరామిరెడ్డి విగ్రహం, రూరల్ టీడీపీ కార్యాలయం మీదుగా మాగుంటలేఅవుట్‌లోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం వద్ద ప్రత్యేక పూజలతో ముగుస్తుంద న్నారుభక్తులు,జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు, వీరమహిళలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు

## బైపాస్ సర్జరీకి రూ.2.45 లక్షలు ఎల్‌వోసి అందజేసిన : ఎమ్మెల్యే



**బిట్రగుంట ,ఫిబ్రవరి 12 ప్రభాతవార్త :** మండలం జక్కేపల్లి గూడూరు గ్రామానికి చెందిన నూకాల పాటి పోలిశెట్టి బైపాస్ సర్జరీ కోసం విజయవాడలోని రమేష్ కార్డిక్ అండ్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్నారు.ఈ చికిత్స నిమిత్తం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆశీస్సు లతో కావలి ఎమ్మెల్యే క్రిష్ణారెడ్డి గురువారం అమరావతిలోని తన నివాసంలో రూ.2.45,257 లక్షల విలువైన ఎల్‌ఓసిను వారి కుటుంబ సభ్యులకు అందజేశారు.ఈసందర్బంగా బాధి తులు,వారికుటుంబ సభ్యులు,ఎమ్మెల్యేకి కృతజ్ఞతలు తెలియజేశారు.